www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:55, శనివారం, 16.12.2023



## నందినగర్ ఇంటికి చేరుకున్న కేసీఆర్..

**– దిష్టి తీసి హారతితో స్వాగతం**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

సోమాజిగూడ యశోద ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. నేరుగా నందినగర్‌లోని తన సొంతింటికి వెళ్లారు. సొంతింటికి చేరుకున్న కేసీఆర్‌కు సాంప్రదాయ పద్ధతిలో దిష్టి తీసి, హారతితో ఇంట్లోకి స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ తన ఇంట్లోకి అడుగుపెట్టారు. కేసీఆర్‌కు ఎడమకాలి తుంటి ఫ్రాక్చర్ కావడంతో యశోద ఆస్పత్రిలో ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు చికిత్స అనంతరం కోలుకున్న నేపథ్యంలో కేసీఆర్‌ను శుక్రవారం ఉదయం డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా తనకు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులు సహా యశోద సిబ్బందికి కేసీఆర్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తన కోసం వచ్చిన అభిమానులకు అభివాదం చేశారు.

# ఇది సామాన్యుడి సర్కార్

మా పాలన దేశానికే ఆదర్శం కాబోతుంది

- ‘నిర్బంధం’ నుంచి ప్రజలు విముక్తి కోరుకున్నరు
- అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన
- పోడు భూములకు త్వరలోనే పట్టాలు పంపిణీ
- 6 నెలలో మెగా డీఎస్సీ ద్వారా టీచర్‌పోస్టుల భర్తీ..
- కాళేశ్వరం, అన్నారం బ్యారేజ్‌పై విచారణ జరిపిస్తం
- అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్





**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఇది ప్రజా ప్రభుత్వమని, తమది ప్రజల పాలన అని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. ప్రజల సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం కల్పించామని చెప్పారు. ఇది సామాన్యుడి సర్కార్ అని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉందని తెలిపారు. తమ పాలన దేశానికే ఆదర్శం కాబోతుందని, అమరవీరుల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని పాలన సాగిస్తామని తమిళిసై వెల్లడించారు. రాష్ట్ర శాసన సభ, శాసన మండలి ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించేందుకు రాష్ట్ర శాసన సభకు శుక్రవారం విచ్చేసిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ కు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతం పలికారు. అనంతరం, మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ లు గవర్నర్ ను స్పీకర్ వేదిక వద్దకు సాదరంగా తీసుకువెళ్లారు. జాతీయగీతాలాపన అనంతరం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. పద్మ విభూషణ్ కాళోజీ పలుకులతో గవర్నర్ ప్రసంగాన్ని ప్రారంభించారు. నూతన సర్కార్‌కు, మంత్రులు, ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో విజయం సాధించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన వారికి సభా వేదికగా నివాళి అర్పిస్తున్నామని పేర్కొన్నారు.

‘తొమ్మిదేళ్లలో తెలంగాణ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశారు. ఆర్థిక పరిస్థితిపై వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచుతాం. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణలో మార్పును ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజా దర్బార్‌లో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఇది మా ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలుగుతోంది’ అని గవర్నర్ అన్నారు.

‘యూపీఏ ప్రభుత్వమే తెలంగాణను ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజే తన లక్ష్యాలను స్పష్టంగా చెప్పారు. ఇది నిజమైన ప్రజా పాలన. నిరుద్యోగుల కలను మా ప్రభుత్వం నెరవేరుస్తుంది. అమరుల ఆశయాలు,

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## నా కాన్వాయ్ కోసం ట్రాఫిక్ ఆపొద్దు..

- సీఎం రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం
- – కాన్వాయ్‌లోనూ వెహికల్స్‌సంఖ్య కుదింపు
- రేవంత్ ఆదేశంతో 15 నుంచి 9 కి తగ్గింపు
- ధర్నాచౌక్ పర్మిషన్ ఇవ్వాలని సీపీకి ఆదేశం



# ఇది సామాన్యుడి సర్కార్

**మొదటిపేజీ తరువాయి**

ప్రజల ఆకాంక్షల మేరకే పాలన సాగిస్తాం. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు'అని గవర్నర్ అన్నారు. 'అసైన్డ్ పోడు భూములకు త్వరలోనే పట్టాల పంపిణీ, రైతులు, యువత, మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం. అభివృద్ధిలో రాష్ట్రం మరింత దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను. మెగా డీఎస్సీ ద్వారా 6 నెలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ, ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి చర్యలు, ఇల్లు నిర్మించుకునే పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం, ఇండ్లు నిర్మించుకునే ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షల ఆర్థిక సాయం చేస్తాం. మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మారుస్తాం.' అని గవర్నర్‌తమిళిసై సౌందర రాజన్ అన్నారు.

'గత ప్రభుత్వం కార్పొరేషన్ల పేరుతో విచ్చలవిడిగా అప్పులు చేసింది. అప్పులపై శాఖలవారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తాం. తెలంగాణ సర్కార్ అప్పులపై ప్రజలకు వాస్తవాలు చెబుతాం. హామీలకు చట్టబద్ధత కల్పించే దస్త్రంపై సీఎం తొలి సంతకం చేశారు. తొలి అడుగులోనే సంక్షేమానికి మా ప్రభుత్వం నాంది పలికింది. ప్రజలకు ఇచ్చిన ప్రతిమాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోపే రెండు గ్యారెంటీలు అమలు చేశాం' అని తమిళిసై పేర్కొన్నారు.

'వచ్చే వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి ఆడబిడ్డను మహాలక్ష్మిగా చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన. ప్రజల ఆరోగ్య భద్రతకు తమ సర్కార్ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. అందుకే రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రస్తుత అవసరాలకు తగినట్లు తీర్చిదిద్దాం. ఆ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం' అని తమిళిసై సౌందర రాజన్ గుర్తుచేశారు.

'ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రకటించిన అన్ని డిక్లరేషన్లు అమలు చేస్తాం. అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటిస్థలం, గౌరవభృతి ఇస్తాం. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తాం. రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుంది. అసైన్డ్, పోడు భూములకు త్వరలోనే పట్టాల పంపిణీ చేస్తాం. కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల్లో అవినీతిపై విచారణ జరిపిస్తాం. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి దక్కాల్సిన వాటా సాధనకు కట్టుబడి ఉన్నాం.' అని గవర్నర్‌తమిళిసై సౌందర రాజన్ అన్నారు.

యువతకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. ప్రాణహితచేవెళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలకు నీళ్లు అందించనున్నట్లు, తద్వారా ఆదిలాబాద్, ఇతర జిల్లాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. యువతకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చనున్నట్లు తమిళిసై సౌందర రాజన్ స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీ అరుదైన రికార్డ్

- పదేండ్లలో 14 దేశాల జాతీయ అవార్డులు
- వరుసగా అందుకున్న విశ్వగురుగా నరేంద్ర మోడీ

**ఢిల్లీ, విశాల భారతి:**



ప్రధాని నరేంద్ర మోదీ ఛరిష్మా, ఖ్యాతి, ఆయన ఫాలోయింగ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరు మారుమోగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఎన్నో దేశాలు ప్రధాని మోదీని అవార్డులతో సన్మానించాయి. ఈ క్రమంలోనే ఈ పదేళ్లలో 14 దేశాలు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తాజాగా కేంద్రం వెల్లడించింది.

నరేంద్ర మోదీ. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో కూడా ఒక బ్రాండ్. 2014 లో తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ.. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో మరోసారి గెలిచి రెండోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని అటు నరేంద్ర మోదీ, ఇటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధానిగా పాలన సాగించిన ఈ 10 ఏళ్లలో భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఎంతో ఖ్యాతిని గడించారు. ఈ క్రమంలోనే చాలా దేశాలు తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాలను ప్రధాని నరేంద్ర మోదీకి బహూకరించాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి గుర్తింపుగా వివిధ దేశాలు ఆయనకు అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారు. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి 14 దేశాల అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు వెల్లడించింది. విదేశాంగ శాఖ సహాయమంత్రి వి మురళీధరన్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. 2018లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ అవార్డును ప్రధాని మోదీ అందుకున్నారని మురళీధరన్ వెల్లడించారు.

ఇక భారత ప్రధానికి వివిధ దేశాలు అత్యున్నత పురస్కారాలను అందించడం అనేది ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో నరేంద్ర మోదీ చూపించిన రాజనీతిజ్ఞత, నాయకత్వానికి స్పష్టమైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ వేదికపై గ్లోబల్ సౌత్‌కు మద్దతివ్వడం.. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను చేరుకోవడంతో సహా ప్రధానమంత్రి నాయకత్వంలో భారత్ గుర్తింపును ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి వి మురళీధరన్ తెలిపారు.

**సంవత్సరాల వారీగా అందుకున్న అవార్డులు..**

2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అందుకున్న అవార్డులు ఇచ్చిన దేశాలు
2016 లో ఆఫ్ఘనిస్తాన్ స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డు
2018 ఫిబ్రవరిలో పాలస్తీనా నుంచి గ్రాండ్ కాలర్ పాలస్తీనా
2018 అక్టోబర్లో ఐక్యరాజ్యసమితి నుంచి యూఎన్ ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు
2019 ఏప్రిల్‌లో యూఏఈ నుంచి ఆర్డర్ ఆఫ్ జాయెద్
2019 ఏప్రిల్‌లో రష్యా నుంచి ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ
2019 జూన్‌లో మాల్దీవులు నుంచి ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ ఇజుద్దీన్
2019 ఆగస్ట్‌లో బహ్రెయిన్ నుంచి కింగ్ హమద్ ఆర్డర్ ఆఫ్ ది రినైసెన్స్
2020 డిసెంబర్‌లో సంయుక్త రాష్ట్రాలు నుంచి లెజియన్ ఆఫ్ మెరిట్
2021 డిసెంబర్‌లో భూటాన్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది డ్రాగన్ కింగ్
2023 మేలో ఫిజీ నుంచి ఆర్డర్ ఆఫ్ ఫిజీ
2023 మేలో పాపువా న్యూగినియా నుంచి ఆర్డర్ ఆఫ్ లోగోహు
2023 జూన్‌లో ఈజిప్ట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది నైలు
2023 జూలైలో ఫ్రాన్స్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్
2023 ఆగస్ట్‌లో గ్రీస్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్




# ప్రభుత్వ విప్‌లుగా నలుగురి నియామకం

**విశాలభారతి,హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వ విప్‌లుగా నలుగురు నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విప్‌లుగా నియామకమైన వారిలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డోర్నకల్ ఎమ్మెల్యే రామ్ చందర్ నాయక్ ఉన్నారు. వీరంతా తొలిసారి ఎన్నికైన వారే కావడం గమనార్హం. ఇక ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పెద్దపీట వేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. ఐటీ మినిస్టర్‌గా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ బాధ్యతలు చేపట్టారు. ఇక ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో మల్‌రెడ్డి రంగారెడ్డి, వివేక్ వెంకటస్వామి మంత్రి పదవులు ఆశిస్తున్నారు.




# నా కాన్వాయ్ కోసం ట్రాఫిక్ ఆపొద్దు..

- సీఎం రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం
- కాన్వాయ్‌లోనూ వెహికల్స్‌సంఖ్య కుదింపు
- రేవంత్ ఆదేశంతో 15 నుంచి 9 కి తగ్గింపు
- ధర్నాచౌక్‌పర్మిషన్‌ఇవ్వాలని సీపీకి ఆదేశం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



సీఎం రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్ కోసం ట్రాఫిక్ ఆపొద్దని అధికారులను ఆదేశించారు. తన కోసం ప్రత్యేకంగా గ్రీన్ చానెల్ ఏర్పాటు చేయొద్దని వివరించారు. తాను సాధారణ ట్రాఫిక్‌లోనే వెళ్లిపోతానని చెప్పారు. సాధారణ ప్రయాణికుల్లాగానే తన కాన్వాయ్ కూడా రోడ్డెక్కుతుందని తెలిపారు. శనివారం నుంచి ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లో ప్రయాణించనుంది. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్‌లో ఉంటున్నారు. అక్కడి నుంచి సెక్రటేరియట్, సీఎం క్యాంప్ ఆఫీస్, ఇతర కార్యక్రమాలకు బిజీబిజీగా ప్రతి రోజూ వెళ్లాల్సి ఉంటుంది. అదీగాక, ప్రజా వాణి కోసం ప్రజలు రాజధాని నగరానికి పోటెత్తుతున్నారు. ఈ రోజు సుమారు 7 వేలకు పైగా మంది ప్రజా వాణి కోసం హైదరాబాద్ రావడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు కూడా సాధారణ ప్రయాణికుడిగానే వెళ్లారు. ఆ రోజు కొద్దిసేపు ట్రాఫిక్‌లో చిక్కారు కూడా. ఆ తర్వాత పోలీసు అధికారులు ఆయన వెళ్లే మార్గాల్లో గ్రీన్ చానెల్ ఏర్పాటు చేస్తున్నారు. ఆయన బయల్దేరానికి మూడు నాలుగు నిమిషాల ముందు నుంచే ట్రాఫిక్‌ను ఆపేస్తున్నారు. దీంతో చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి గ్రహించినట్టు తెలుస్తున్నది. తాను స్వయంగా సాధారణ ప్రయాణికుడిలాగే వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం పై సాధారణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతోపాటు మరో కీలక నిర్ణయాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారు.

**కొత్త కాన్వాయ్ వద్దు**

కాన్వాయ్ విషయంలోనూ ఆయన మరో నిర్ణయం తీసుకున్నారు. కొత్త కార్లు కొనుగోలు చేయకుండా.. తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 15 నుంచి 9కి కుదించాలని ఆదేశించారు. అలాగే కాన్వాయ్‌లోనే ఉన్న అన్ని తెల్ల రంగు కార్లకు నల్ల రంగు వేయాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్న నేపథ్యంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**ధర్నాచౌక్‌లో నిరసనలకు అనుమతి**

ధర్నాచౌక్‌లో నిరసనలకు అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజా స్వామ్యంలో ప్రతి పౌరుడు నిరసనను తెలియజేప్పే హక్కును కలిగి ఉంటాడు. సీఎం ఆదేశాల మేరకు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ధర్నా చౌక్ పరిశీలించారు. ధర్నాచౌక్‌లో ధర్నా నడుస్తున్నప్పుడూ ట్రాఫిక్‌కు ఇబ్బంది తలెత్తదని, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ధర్నాలు చేపట్టవచ్చని చెప్పారు. అయితే, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా చూసుకుంటే చాలని, ఇక్కడ సౌకర్యాలను మెరుగుపరుస్తామని వివరించారు.

# పోలీస్ నియామకాలు వెంటనే చేపట్టండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- వెంటనే హోంగార్డులను నియమించాలి
- పోలీస్, ఆర్టీసీ ఉద్యోగులపిల్లలకు సెపరేట్ స్కూల్స్
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

పోలీస్ నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్, వైద్యారోగ్య శాఖలో నియామకాలపై శుక్రవారం డా.బీ.ఆర్ . అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాస రావు, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ, సీఎంవో అధికారులు శివధర్ రెడ్డి, శేషాద్రి, షానవాజ్ కాసీం, ఆర్థిక శాఖా కార్యదర్శి శ్రీదేవి, హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని, నియామకాల ప్రక్రియలో ఉన్న లోటు, పాట్లు, వాటిని వాటిని అధిగమించే అంశాలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉద్యోగ నియామకాలపై కూడా రిపోర్టు ఇవ్వాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా పోలీస్ ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

**పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక స్కూల్**

విధి నిర్వహణలో తీవ్ర పని ఒత్తిడి, ఎక్కువ సమయం విధులు నిర్వహించే పోలీస్, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపే అంశంపై సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. పోలీస్ ఉన్నతాధికారుల నుండి కానిస్టేబుల్ వరకు, ఆర్టీసీలో ఉన్నతాధికారుల నుంచి కండక్టర్, క్రింది స్థాయి ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కోరుకొండ సైనిక్ స్కూల్ మాదిరిగా ఈ పాఠశాల ఉండాలన్నారు. ఉత్తర, దక్షిణ తెలంగాణాలో ఈ పాఠశాలలు ఏర్పాటు చేసేందు కు తగు ప్రపోజల్స్‌రెడీ చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

పోలీస్ శాఖలో గత ఏడెనిమిదేండ్లుగా హోమ్ గార్డుల నియామకాలు లేవని, పోలీస్ శాఖలో మరింత సమర్థవంతంగా సేవలు ఉపయోగించుకునేందుకోసం వెంటనే హోమ్ గార్డుల నియామకాలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డీజీపీని ఆదేశించారు. హోమ్ గార్డుల ఆరోగ్యం, ఆర్థిక, వైద్య అవసరాలు తీరేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు హోమ్ గార్డుల సేవలను మరింత విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు.



# ఆన్‌లైన్ పోర్టల్‌లోకి ప్రజావాణి ఫిర్యాదులు

- రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం..
- రోజు రోజుకు పెరుగుతున్న ఫిర్యాదుదారులు
- ప్రజాభవన్‌నుంచి పంజాగుట్ట సిగ్నల్ వరకు క్యూ
- అధికారులే నేరుగా బాధితులను కలిసేలా ప్లాన్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

పదేండ్లుగా తమకు ఏదైనా సమస్య వస్తే సీఎం దృష్టికి ఎలా తీసుకెళ్లాలో తెలియక ఇబ్బంది పడ్డ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం లోకి రాగానే 'ప్రజావాణి' కార్యక్రమంతో సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. దీంతో రాష్ట్రం నలుమూలల నుంచి వేలల్లో తరలివస్తున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే తన మార్క్‌చూపించారు. ఇన్ని రోజులు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలా అర్థం కాక ఇబ్బంది పడుతున్న ప్రజలకు నేనున్నానంటూ అభయ హస్తమిస్తున్నారు. పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వీలైనంత తొందరలో పరిష్కరిస్తానంటూ ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టారు. గత 10ఏండ్లుగా చీమకుడా దూరని దుర్భేద్యమైన సెక్యూరిటీతో ఉన్న సీఎం క్యాంప్ ఆఫీస్ అయిన ప్రగతి భవన్ లోకి సామాన్యులకు ప్రవేశం కల్పించారు. అక్కడ ప్రజా దర్బార్ ప్రారంభించారు. ఆ తర్వాత దాన్ని ప్రజావాణిగా పేరు మార్పు చేశారు. సీఎం గా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే ప్రజా భవన్ కి వెళ్లి ప్రజల సమస్యలు దగ్గరుండి వినడంతో రాష్ట్రం నలుమూలల నుంచి సీఎంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చేవారి తాకిడి పెరిగింది.

గతవారం వరుసగా మూడు రోజులు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఈ వారం నుంచి వారంలో మంగళ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. వివిధ రకాల సమస్యలతో రాష్ట్ర నలుమూలలనుంచి వస్తున్నారు. ప్రజా భవన్ ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా మారుస్తూ జీవో జారీ కావడంతో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వయంగా పాల్గొన్నారు. ప్రజావాణిలో వస్తున్న సమస్యల్లో ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ధరణి సమస్యలు, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వల్ల నష్టపోయిన వాళ్లు, సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ పథకం కింద కేటాయించిన స్థలాలను ఆక్రమించిన సమస్యలు, కాంట్రాక్ట్ నర్సులు, మాజీ సైనిక ఉద్యోగులు, దివ్యాంగులు ఇలా పలు రకాల సమస్యలతో ప్రజావాణికి వేలల్లో ప్రజలు క్యూ కట్టడంతో ఆ క్యు పంజాగుట్ట సిగ్నల్ వరకు వెళ్లింది.

వచ్చిన ప్రతి కంప్లైంట్ ని అధికారులు దగ్గరుండి నోట్ చేసుకుంటున్నారు. ఫిర్యాదులను నమోదు చేయడానికి సత్వర పరిష్కారాన్ని చూపడానికి ఒక మెకానిజంని సిద్ధం చేస్తున్నారు. కంప్లైంట్ ఇచ్చే ప్రతి ఒక్కరి మొబైల్ నెంబర్ ని మెన్షన్ చేస్తూ వచ్చిన ప్రతి కంప్లైంట్ ని మొదటగా ఆన్లైన్ పోర్టల్ అప్లోడ్ చేస్తున్నారు. శాఖలు, జిల్లాలు వారీగా సంబంధిత అధికారులు కుదిరిన వారికి సత్వర పరిష్కారం, జటిలమైన వాటి సాధ్యాసాధ్యాలను నివేదిక వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించవచ్చని భావిస్తున్నారు.హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ప్రజావాణి కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లు వాటి పర్యవేక్షణ దగ్గరుండి చూసుకుంటున్నారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన అన్ని శాఖలు ఈ ప్రజావాణి కార్యక్రమం కోసం పనిచేస్తున్నాయి. కంప్లైంట్ రిజిస్టర్ అయినట్టుగా ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్లకి మెసేజ్ వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఆ మొబైల్ నెంబర్ ఆధారంగా కంప్లైంట్ ఇచ్చిన వారిని సంబంధిత అధికారులు సంప్రదించి సత్వర పరిష్కారం చూపించే అవకాశం ఉంటుంది అంటున్నారు.

# హెచ్‌ఎండీఏ జేసీగా బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి

- కమిషనర్ అర్వింద్‌కుమార్‌కు చెక్‌పెడతారా?
- ప్రక్షాళన చేయనున్నట్లు అధికార వర్గాల్లో చర్చ
- రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం?

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ ఉద్యోగుల సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం తనకు ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆమ్రపాలికి హెచ్ఎండీఏ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ బీ. ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్, లీగల్ స్పెషలిస్ట్ యశస్వి సింగ్‌తో పాటు హెచ్ఎండీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**హెచ్ఎండీఏపై ప్రభుత్వం స్పెషల్‌ఫోకస్**

మహా నగరాభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పన చేయడంలో గుండెకాయలాంటి హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ)పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మొత్తం ఏడు జిల్లాలు 7200 చదరపు కిలోమీటర్ల పరిధిలో హెచ్ఎండీఏ విస్తరించి ఉంది. దాదాపు కోటిన్నర జనాభా ఈ పరిధిలో నివసిస్తున్నారు. భవిష్యత్తులో హెచ్ఎండీఏ పరిధి వరకు నగరం విస్తరించనుంది. దీంతో 3 కోట్ల వరకు జనాభా పెరగనుందని అంచనా వేస్తున్నారు. హెచ్ఎండీఏకు ఉన్నత పరిపాలనాధికారిగా కమిషనర్ మాత్రమే కొనసాగుతుండగా.. తాజాగా సంయుక్త కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలిని నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. 2019 నుంచి హెచ్ఎండీఏకు కమిషనర్‌గా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ కొనసాగుతున్నారు. వేలం ద్వారా రూ. వందల కోట్ల విలువైన భూముల అమ్మకాలు, అవుటర్ రింగ్ రోడ్ లీజు ఇతర ప్రాజెక్టులు ఆయన హయాంలోనే జరిగాయి.

హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నట్లు ప్రకటించిన కొత్త ప్రభుత్వం ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అవుటర్ రింగ్‌రోడ్డు చుట్టూ టౌన్‌షిప్‌లు, శంషాబాద్ వరకు మెట్రో రైలు నిర్మాణం ఇతరత్రా ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొంది. దీంతో మహా నగరాభివృద్ధిలో ప్రణాళికల రూపకల్పనలో కీలకమైన హెచ్ఎండీఏ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అడుగులు వేస్తోంది. ఫలితంగా పూర్తి స్థాయి కమిషనర్‌ను పోస్టును కొనసాగిస్తూనే కొత్తగా జాయింట్ కమిషనర్ పోస్టులో అదనంగా మరో ఐఏఎస్ అధికారిని నియమించినట్లు సమాచారం. ఇప్పటివరకు కమిషనర్‌గా ఉన్న అర్వింద్ కుమార్‌ను హెచ్ఎండీఏలో కొనసాగిస్తారా.. ఆ స్థానంలో నూతన అధికారిని నియమించనున్నారా.. అనేది ఒకటిరెండు రోజుల్లో స్పష్టత రానుంది. మరోవైపు త్వరలో హెచ్ఎండీఏను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయనున్నట్లు అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది. అవసరం లేకపోయినా.. ఓఎస్డీ పేర్లతో హెచ్ఎండీఏలో కొనసాగుతున్నవారిని సైతం బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది.



# లోక్ సభలో పొత్తుల్లేవు

- ఒంటరిగా పోటీ చేస్తాం
- బీజేపీ బలం పెరిగింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జనసేనతో ఇక పొత్తులు లేవని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఏ పార్టీతో పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. సర్వేలకు అందని విధంగా లోక్ సభ ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలు జనసేన వర్గాల్లోనూ చర్చనీయాంసం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన బీజేపీతో పొత్తులు పెట్టుకోవాలని అనుకోలేదు. తన పార్టీ తరపున 32స్థానాల్లో పోటీ చేయాలని అనుకున్నారు. కానీ బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ రాయబారం చేసుకుని .. జనసేనకు ఎనిమిది సీట్లు ఆఫర్ చేసి.. పొత్తులు పెట్టుకున్నారు.

ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలతో కలిసి పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం చేశారు. తెలంగాణలో జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ ఇమేజ్ కలిసి వస్తుందనుకుని పొత్తు పెట్టుకున్న బీజేపీ వ్యూహం బెడిసికొట్టింది. జనసేనతో పొత్తు వల్ల ఇరు పార్టీలకు మేలు జరగలేదు. జనసేన పార్టీ పోటీ చేసిన ఎనిమిది చోట్లా బీజేపీ కార్యకర్తలు జనసేనకు మద్దతు ఇవ్వలేదని ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. సంప్రదాయంగా బీజేపీ ఓటు బ్యాంక్ కూడా జనసేనకు అనుకూలంగా రాలేదు. తాండూరు లాంటి చోట్ల గతంలో బీజేపీకి పది వేల ఓట్లు వచ్చాయి. ఆ ఓటు బ్యాంక్ బదిలీ కాలేదు. కూకట్ పల్లిలోనూ అంతేనన్న విశ్లేషణలు వచ్చాయి. ఈ కారణంగానే జనసేనతో పొత్తు విషయంపై కిషన్ రెడ్డి ప్రకటన చేసి ఉంటారని భావిస్తున్నారు.

పవన్ కల్యాణ్ ఇప్పటికే ఏపీలో బీజేపీతో కలిసి ఉన్నామని చెబుతూంటారు కానీ.. ఆ పార్టీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. టీడీపీతో కలిసి పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఎన్నికల సమయంలో ఏర్పడిన పొత్తు ఏపీకి కూడా వస్తుందని పవన్ మనసు మార్చుకుని బీజేపీతో కలిసి పోటీ చేస్తారని అనుకున్నారు. కానీ తెలంగాణలో జనసేనను దూరం చేసుకోవాలని బీజేపీ నిర్ణయించుకోవడంతో ఏపీలో కూడా ఇక బీజేపీతో కలిసే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికీ జనసేన పార్టీ ఎన్డీఏలో భాగస్వామిగా ఉంది. ఎన్డీఏ నంచి బయటకు రాలేదు. కానీ పొత్తుల గురించి జాతీయ పార్టీ నిర్ణయిస్తుందని కిషన్ రెడ్డి ప్రకటన కాదని జనసేన వర్గాలు చెబుతున్నాయి. కానీ పొత్తుల వల్ల పరస్పర ఉపయోగం ఉంటేనే... బీజేపీ హైకమాండ్ అంగీకరిస్తుందని. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ప్రయోజనం కలగనందున జనసేన పార్టీకి సీట్లు కేటాయించే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉన్నందున ఎప్పుడు ఏం జరుగుతుందో అంచనా వేయలేమని.. ఎన్నికలకు ముందే కలిసి పని చేస్తామా లేదా అన్నదానిపై స్పష్టత వస్తుందని చెబుతున్నారు.



# కేసీఆర్ కు గట్టి షాక్

- భద్రత కుదింపు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భద్రతను కుదిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేసీఆర్‌కు జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉండగా.. ఇకనుంచి వై కేటగిరి భద్రతను ఇవ్వనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలపై వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా ప్రముఖుల సెక్యూరిటీ పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ భద్రతను కుదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనకు ఉన్న జడ్ ప్లస్ కేటగిరి భద్రతను తొలగించి వై కేటగిరి భద్రత అందించనుంది. వై కేటగిరి భద్రత కింద 4+4 గన్‌మెన్‌లతో పాటు ఇంటిదగ్గర సెంట్రీ పహారా ఉంచనున్నారు. అలాగే కాన్వాయ్‌కి సంబంధించి ఒక వాహనాన్ని ప్రభుత్వం అందించనుంది.ఇక మంత్రులుగా పనిచేసి ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్నవారికి 2+2 గన్‌మెన్లతో భద్రతగా అందించనుంది. మాజీ ఎమ్మెల్యేలకు, కార్పొరేషన్ల చైర్మన్‌లకు భద్రతను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. మాజీ ఎమ్మెల్యేల్లో భద్రత అవసరం ఉన్నవారికి, అలాగే ఏజెన్సీ ఏరియాలో ఉండే వారికి మాత్రమే గన్‌మెన్లను ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఇంటెలిజెన్స్ అధికారుల సూచనల మేరకు గన్‌మెన్లను పోలీస్ శాఖ కేటాయించనుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లకు గతంలో ఏ విధంగా భద్రత అందిస్తున్నారో ఇప్పుడు కూడా అదే విధమైన భద్రతను అందించనున్నారు.



# మహిళల బాధను స్మృతీ ఇరానీ విస్మరించారు

- నెలసరిలో మహిళా ఉద్యోగులకు సెలవులు రద్దు
- కనికరం లేకుండా తిరస్కరించడం నిరుత్సాహపరిచింది
- సెలవు ఇవ్వకుండా.. కొట్టిపారేయడం సరికాదు
- ఎమ్మెల్సీ కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**నెలసరి సమయంలో మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేందుకు తెచ్చిన ప్రతిపాదనను కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ కనికరం లేకుండా తిరస్కరించడం నిరుత్సాహపరిచిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఒక స్త్రీగా అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికావని, నెలసరి సమయంలో మహిళ పడే బాధను ఒక మహిళే అర్థం చేసుకోకుండా మాట్లాడటం సరికాదన్నారు. నెలసరి అనేది ఒక బయాలాజికల్ చర్య, వేతనంతో కూడిన సెలవును తిరస్కరించడం అసంఖ్యాకమైన మహిళల బాధను విస్మరించినట్లేనని కవిత పేర్కొన్నారు. నెలసరి వైకల్యం కాదని, అదొక సహజ ప్రక్రియే అయినప్పటికీ ఆ సమయంలో మహిళలు పడే బాధను గమనించి సెలవు మంజూరు చేయాలని కోరాల్సింది పోయి, ఆ విషయాన్ని కొట్టిపారేయడం సరికాదని కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా ఉద్యోగులకు నెలసరి సమయంలో సెలవులు ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, సంక్షేమ శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరేకించారు. రాజ్యసభలో ఎంపీ మనోజ్ కుమార్ ఝా అడిగిన ప్రశ్నకు స్మృతి ఇరానీ సమాధానం ఇచ్చారు. మహిళకు నెలసరి అనేది వైకల్యం కాదన్న ఆమె అది జీవితంలో అదొక సహజ ప్రక్రియ అన్నారు. ఈ నెలసరి సెలవులు పని ప్రదేశంలో వివక్షతకు దారితీయొచ్చని వెల్లడించారు. అలాకే నెలసరి సమయంలో మహిళలు పాటించాల్సిన శుభ్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ఆరోగ్యశాఖ ముసాయిదా తీర్మానాన్ని రూపొందించిందని చెప్పారు. దీని ద్వారా మహిళల్లో చైతన్యం కలిగించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే 1019ఏళ్ల అమ్మాయిల్లో వివిధ కార్యక్రమాల ద్వార నెలసరి శుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న ప్రమోషన్ ఆఫే మెన్స్ట్రువల్ హైజీన్ మేనేజ్మెంట్ స్కీన్ గుర్తించి గుర్తు చేశారు.నెలసరి సెలవు అంశంపై డిసెంబరు 11వ తేదీనా పార్లమెంటులో ఒక నివేదిక ప్రవేశ పెట్టారు. దానిని ఆరోగ్యశాఖ సమీక్షించాల్సి ఉండగా, ఈ క్రమంలోనే మంత్రి స్మృతి ఇరానీ స్పందించారు. కొద్దిరోజుల క్రితం కూడా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అడిగిన ప్రశ్నకు స్మృతి ఇరానీ సమాధానం ఇస్తూ, అన్ని సంస్థల్లో వేతనంతో కూడిన నెలసరి సెలవును తప్పనిసరిగా ప్రకటించాలనే ప్రతిపాదనను ప్రస్తుతానికి ప్రభుత్వ పరిశీలనలో లేవన్నారు. రుతుస్రావం అనేది స్త్రీలలో ఒక శారీరక ప్రక్రియ కానీ కొద్దిమంది మహిళలు మాత్రమే డిస్మెనోరియా వంటి సమస్యలతో బాధపడుతుంటారని తెలిపారు. చాలా వరకు ఇలాంటి సమస్యలు మందులు ద్వారా నయం చేసుకోవచ్చని వెల్లడించారు



# త్వరలో బీఆర్ఎస్ కనుమరుగు

- సెమీ ఫైనల్ లో కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి సమాధానం
- ఫైనల్ లో గెలిచేది బీజేపీయే..
- కిషన్ రెడ్డి మార్పు కేవలం ప్రచారమే..
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు కాబోతుందని, ఆ పార్టీ మనుగడ కూడా కష్టమేనని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్‌బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని వెల్లడించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్ ప్రజలు కాంగ్రెస్ ప్రకటించిన ఉచితాలను తిరస్కరించారని వ్యాఖ్యానించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ అనుకూలత కారణంగానే విజయం దక్కిందని లక్ష్మణ్ పేర్కొన్నారు. సెమీ ఫైనల్ లో కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి సమాధానమిచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఫైనల్(లోక్ సభ ఎన్నికల్లో)లో కూడా బీజేపీయే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు అందరూ ఓబీసీ వ్యతిరేకులేనని లక్ష్మణ్ విమర్శలు చేశారు. దక్షిణ, ఉత్తర భారతం అంటూ విభజించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ధ్వజమెత్తారు. ఉత్తర భారత ఓటర్లను కించపరిచేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఫైరయ్యారు. ద్రవిడ, ఆర్య అంశాన్ని తెరమీదకు తెచ్చి కాంగ్రెస్ పబ్బం గడుపుకుంటోందని విరుచుకుపడ్డారు. మోడీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి రావడం పక్కా అని, బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలపడం మోడీ గ్యారెంటీ అని లక్ష్మణ్ అన్నారు. ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. ఇకపోతే టీబీజేపీ అధ్యక్షుడి మార్పు కేవలం ప్రచారం మాత్రమేనని లక్ష్మణ్ కొట్టిపారేశారు. అధ్యక్షుడిని మార్చబోరని చెప్పారు.

# నూతనకల్‌లో నవశకం

- డిసెంబర్ 17న న్యూ డెమోక్రసీ మండల ఆఫీసు ప్రారంభం
- తెలంగాణ సాయుధ పోరాటానికి కేంద్రం
- ప్రజా గాయకుడు యాదగిరిది నూతనకల్ పక్క గ్రామమే..
- నక్సల్ బరి వసంత మేఘ గర్జనకు ప్రతిధ్వనించిన గడ్డ
- నిత్య భౌతిక దాడులు, నిర్భందలతో ఎదురీత



**నూతనకల్ ,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలం కేంద్రంలో నవశకం ఆవిష్కృతం కాబోతున్నది. ఈ మండలం పేరు చెబితేనే సాయుధ తెలంగాణ పోరాటం గుర్తుకు వస్తోంది. బండెనక బండి కట్టి అంటూ సాగిన పాట నూతనకల్ మండల కేంద్రం నుంచే బయటకు రావడం గమనార్హం. ఇక నూతనకల్ మండల కేంద్రంలో కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం స్మారకార్థంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం డిసెంబర్ 17న ప్రారంభోత్సం చేయబోతున్నారు. నూతనకల్ అంటేనే రాబోయేది కొత్త రోజని, సదా కొత్తదనాన్ని కోరుకునే ఈ ప్రజలు. నూతన పోరాటాలను కోరుకుంటారు. అలనాటి పాత రోజులు 1946ను గుర్తు చేసుకుంటే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఈ ప్రాంత ఎర్రపాడు కేంద్రంగా నిలిచింది. క్షేత్ర స్థాయిలో ఎర్ర పహాడ్ విసునూరి లాంటి జనపదాలు దొరలకు నెలవుగా ఉన్నాయి. ఆ దొరల అకృత్యాలపై కలం, కత్తి పట్టిన వాడు బండి యాదగిరిది నూతనకల్ పక్క ఊరు ఎలకపల్లి. పోరాట పయనంలో బండి యాదగిరి కలం నుండి జాలువారిన జనపదం "బండి వెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల పోతావ్ కొడుకో జన్నారెడ్డి ప్రతాపరెడ్డి" పాట పోరాటాన్ని పరుగులు పెట్టించింది. బండి యాదగిరి పేద దళిత కుటుంబం నుండి వచ్చిన పోరాట సారదువ్వా. తన చేతిలో ఉన్న బర్మార్ తో లారీ నిండా ముకుమ్మడిగా తరలివస్తున్న మిలిటరీ పై దండయాత్ర చేసి తన తోటి పోరాట యోధులను కాపాడి అమరుడయ్యాడు. పక్కన ఉన్న ఆత్మకూర్ (ఎస్) గొట్టేముక్కల గోపాల్ రెడ్డి శత్రుదాడిలో తన పొట్ట పేగులు బయటకు వచ్చిన తన కండువాతో లోనకు నెట్టి తూటాలు ఉన్నంతవరకు పోరాడి తన ఆయుధాన్ని శత్రువులకు దొరకకుండా ఇరగకొట్టినవాడే సై సై గోపాల్ రెడ్డి. ఈ ప్రాంతానికి పోరాట జెండాను అందించిన దేవులపల్లి వెంకటేశ్వరరావు గొప్ప విప్లవ నేత. ఆయన ద్వారా రణరంగంలోకి వచ్చిన ఆరి వీర భయంకరుడు భీమిరెడ్డి. పక్క గ్రామం కొత్త గూడెం. ఆనాటి పోరాటంలో చిల్పకుంట్ల, గోరంట్ల, పోలుమల్ల, ముకుందాపురం, మద్దిరాల, జి. కొత్త పల్లి, మిర్యాల లాంటి గ్రామాల చరిత్ర మరువలేం. 1947 ఆగస్టు 15 అధికార మార్పిడి తదనంతరం నెహ్రూను అభ్యుదయ వాదిగా, సామ్యవాదిగా పరిగణించలనే సిపిఐ వాదనకు వ్యతిరేకంగా 1964లో దానిని వ్యతిరేకిస్తూ సిపిఎం 1964 లో ఏర్పడింది. ఆ తర్వాత కూడా సిపిఎం అధికారంలోకి వచ్చిన ఇందిరా గాంధీ ని తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో అభ్యుదయాన్ని చూస్తూ పోరాటాలను విస్మరించింది. ఆ తరుణంలో వచ్చిన పోరాటం దేశవ్యాపితంగా పాలకవర్గాలను రివిజనిజాన్ని భయంకపితులను చేసింది. ఆ సమయంలోనే తెలంగాణలో సైతం మెజార్టీ సిపిఎం నాయకులు సిపిఐ (ఎం_ఎల్) గా 1967 చివరిలో ఏర్పడ్డారు. ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం, గోదావరిలోయ, కరీంనగర్ ప్రతిఘటన పోరాటాలు వెల్లువలా వచ్చాయి. నక్సల్



బరి మేఘ గర్జన సైతం ఈ పోరాట ప్రాంతంలో ప్రతిధ్వనించింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం గల పల్లెలన్నీ ఎర్రమల్లెలై వికసించినవి. కావోశ్న రక్తంతో కమ్యూనిజాన్ని పరుగులు పెట్టించాలనుకున్న యువతరంపై కమ్యూనిస్టు కబ్జాజారులు కన్నెర్ర చేసి వెలుగు జానయ్య ను మట్టుపెట్టారు. పోరాట బాట పట్టిన యువకులు, విద్యార్థులు కేంద్రంగా బరిగిసి నిలబడ్డారు. దొరల వారసత్వం తీసుకొన్న నయా పెత్తందారులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించారు. అనేకమైన గ్రామాలలో హత్య, హత్య ప్రయత్నం కేసులు, మోపబడినప్పటికీ, అరెస్టులు, కేసులు, చిత్రహింసలు, నిర్బంధాలను సైతం నెరవక నిలబడుతున్నారు .ఈ క్రమంలోనే సిపిఐ (ఎం_ఎల్)లో చీలికలు వచ్చాయి. 1971లో యుసిసి ఆర్ ఐ (ఎం_ఎల్) ,1984లో జనశక్తి, ప్రజాపందాగా చీలికలు వచ్చాయి. ఈ చీలికల నేపథ్యంలో ఈ ప్రాంత విప్లవకారులు జనశక్తి వైపు నిలబడ్డారు. 2000 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన విప్లవకారుల విలీనంలో ఈ ప్రాంత విప్లవ కారులు సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ లో విలీనం అయ్యారు. నాటినుండి సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీగా కొనసాగుతున్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలపై న్యూ డెమోక్రసీగా అనేక ప్రజా ఉద్యమాలను చేసింది. ఆ క్రమంలో కాంగ్రెస్,సీపీఎం పార్టీల నుంచి భౌతిక దాడులను ఎదుర్కొంది. జైలు నిర్బంధాలను చవిచూసింది. చిల్పకుంట్ల లాంటి గ్రామంలో నేటికీ నిత్య దాడులు, నిర్బంధాలను ఎదుర్కొంటూనే ఉంది. అయిన పట్టిన జెండా విడవక పార్టీ, ప్రజా సంఘాలైన రైతుకూలీ సంఘం, ఐఎఫ్ టి యు,పిడిఎస్ యు, పివైఎల్, పిఓడబ్ల్యు, అరుణోదయ సంస్థలు ప్రజల కోసం నిలబడి ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రాంత ఉద్యమాలను నిర్మాణ యుతంగా కొనసాగడానికి ఉద్యమ కేంద్రంగా మండలంలో కార్యాలయంను పిడిఎస్ యు విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన, చిల్పకుంట్లలో అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ ఎంఎల్ పార్టీలో విద్యార్థి దశలో కొనసాగిన కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ కుమారుడు గుణగంటి అన్వేష్‌గౌడ్, కూతురు బత్తిని సమతలు వాళ్ళ నాన్న జ్ఞాపకార్థంగా బిల్డింగును నిర్మించారు. ఈ బిల్డింగ్ కు కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంగా నామకరణ చేశారు. దీని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 17న సాయంత్రం 6 గంటలకు నూతనకల్ మండల కేంద్రంలో బిల్డింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా ర్యాలీ, సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ బిల్డింగును గుణగంటి జగదాంబ ప్రారంభిస్తారు. ఈ కార్యాలయంపై సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె వి చలపతిరావు పార్టీ జెండాను ఎగరవేస్తారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు అవునూరి మదన్న ప్రసంగిస్తారు. అరుణోదయ కళాకారుల కళారూపాలు కలవు. దీనిలో విప్లవకారులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున కదిలి రావాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు

# కాంగ్రెస్‌ఎప్పుడూ ప్రజల పక్షమే..

- బీఆర్ఎస్ దోపిడీ వల్లే ప్రజలు తగిన బుద్ధి చెప్పిన్రు
- ఎమ్మెల్యే సామేల్ నేతృత్వంలో తుంగతుర్తి అభివృద్ధి
- ఎంపీ, పంచాయతీ ఎలక్షన్లలోనూ 'హస్తం' హవా ఖాయం
- నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటా
- భవిష్యత్రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తా
- కాంగ్రెస్పార్టీ సీనియర్నేత ,నూతనకల్ సర్పంచ్ తీగల గిరిధర్రెడ్డి



## ప్రజలు సొంత బిడ్డలా చూసుకుంటరు..

నా నూతనకల్మండలంతో పాటు , నియోజకవర్గమైన తుంగతుర్తిలో ప్రజలు నాకు దైవ సమానం. వారి ఆశీర్వాదంతోనే నేను ఈ స్థాయికి వచ్చాను. సర్పంచ్గా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ప్రజల మద్దతు నాకు పుష్కలంగా ఉంది. ఎక్కడకు వెళ్లినా అన్నలా.. తమ్ముడిలా భావించి అప్యాయంగా చూసుకుంటారు. మేం కాంగ్రెస్జెండా పట్టుకొని ఏ ఊరికి వెళ్లినా.. ప్రజలకు అందులో సోనియా గాంధీ కనబడుతారు. నేను నిత్యం ప్రజల్లోనే ఉంటా. నేను ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే సాన్నిహిత్యం ఉండడం నాకు కలిసొచ్చే అంశం. భవిష్యత్లో నియోజకవర్గం జనరల్అయినా ఇంకా ఎదిగి ప్రజల మధ్యనే ఉంటా. వారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని.. అనుక్షణం వాళ్ల మధ్యనే ఉంటున్నానని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్నేత, నూతనకల్ సర్పంచ్ తీగల గిరిధర్రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పాలన కొనసాగిస్తుందని, కాంగ్రెస్పార్టీ పదేండ్ల బీఆర్ఎస్దోపిడీ పాలన భరించలేక తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మందుల సామేల్సారథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకాలం పాలకుల అహంకారపూరిత, నియంతృత్వ పోకడలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రజల కష్ట సుఖాలు స్వయంగా అనుభవించిన ఉద్యమ నాయకుడే ఎమ్మెల్యే కావడంతో తుంగతుర్తి ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. దీంతో రాబోయే పార్లమెంట్ఎన్నికలు మొదలుకుని పంచాయతీ ఎన్నికల వరకు రాష్ట్రంలో ఇక 'హస్తం' పార్టీ హవా కొనసాగడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ' తుంగతుర్తి నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తీగల గిరిధర్రెడ్డిని 'విశాల భారతి' పలుకరించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ప్రభుత్వం, రాబోయే ఎన్నికలు, భవిష్యత్కార్యాచరణపై ఆయన మాటల్లోనే..

'ప్రజలే మా బలం.. పార్టీ క్యాడరే మా బలగం. పదేండ్ల బీఆర్ఎస్పాలనలో తుంగతుర్తి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రకృతి వనరులు కూడా ధ్వంసమయ్యాయి. పాలకుల దోపిడీని గుర్తించిన నియోజకవర్గ ప్రజలు పేదల పక్షాన నిలిచే కాంగ్రెస్ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా.. ఉద్యమనాయకుడైన మందుల సామేల్ను భారీ మెజారిటీతో గెలిపించారు.



కాంగ్రెస్ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అండదండలతో, ఎమ్మెల్యే సామేల్నేతృత్వంలో నిధులు తెచ్చుకు తుంగతుర్తిని రోల్మోడల్గా తీర్చిదిద్దుకుంటాం.' అని తీగల గిరిధర్రెడ్డి అన్నారు.

**తుంగతుర్తి కాంగ్రెస్పార్టీకి కంచుకోట..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజా సంక్షేమాన్నే కాంక్షిస్తుంది. పాలనా విధానాలపై ఎంతో అవగాహన ఉన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, భట్టి విక్రమార్క లాంటి నేతలు, విజన్‌తో పనిచేసే యువ, డైనమిక్ లీడర్, సీఎం రేవంత్రెడ్డి వల్లనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మారు. కాంగ్రెస్పార్టీకి పట్టం కట్టారు. తాను కూడా ఎమ్మెల్యే గెలుపునకు క్షేత్రస్థాయిలో ఎంతో కృషి చేశాను. అదే తరహాలో కాంగ్రెస్ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నాతోపాటు ప్రతి కార్యకర్త, ప్రజాప్రతినిధి కృషిచేసేలా చైతన్యం చేస్తాం. జిల్లాలో ఏ రాజకీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం కాంగ్రెస్పార్టీకి ఉంది. నేను ప్రతిక్షణం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటా. వాళ్ల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటా. ఎలక్షన్ముందు నుంచీ నేటికీ.. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రాంతం నుంచి బీఆర్ఎస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్లో చేరుతున్నారు. దీంతో తుంగతుర్తి కాంగ్రెస్పార్టీ కంచుకోటగా మారింది.

**'ఆరు' స్కీమ్లు అమలు షురూ..**

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ప్రభుత్వం వచ్చిన రెండో రోజు నుంచే అమలు చేస్తోంది. నిత్యం సమీక్షలతో సీఎం, మంత్రుల పనితీరును చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా రైతు బంధు వెంటనే అందించడం చూస్తే రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ప్రభుత్వానికి అందరూ సహకరిస్తారని అనుకుంటున్నాను. ఏదేమైనా రాష్ట్రంలో కాంగ్రెస్మార్క్పాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. ఇక నుంచే వరుసగా వచ్చే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ సత్తా చాటడం ఖాయం.

**ప్రజల ముఖంలో సంతోషం..**

ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రభుత్వం శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటుండడంతో తుంగతుర్తి ప్రజల ముఖంలో సంతోషం వెల్లివిరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు గడపగడపకూ



అందేలా నావంతుగా కృషి చేస్తాను. నియోజకవర్గంలోని నూతనకల్, తదితర మండలాల్లో అనేక సమస్యలు ఉన్నాయి. వాటన్నింటి పరిష్కారం కోసం కృషి చేస్తాం.

**ఇంకో పదేండ్లు కాంగ్రెస్‌ప్రభుత్వం ..**

నియోజకవర్గంలో అందరం కలిసి కట్టుగా పనిచేసి విజయం సాధించాం. నూతనకల్మండలంలో నేనే కాదు.. అన్ని మండలాల్లో కాంగ్రెస్ నాయకులు ఎంతో కృషి చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇచ్చిన ధైర్యం, నమ్మకం, భరోసాతో అహర్నిశలు కృషి చేశాం. కాంగ్రెస్ప్రభుత్వం సంక్షేమ ఫలాలు, చేయబోయే అభివృద్ధిని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తాం. బీఆర్ఎస్పాలన తర్వాత మారుతున్న పరిస్థితులు ఎలా ఉన్నాయని ప్రజలు కూడా గమనిస్తున్నారు. ఇక కాంగ్రెస్మరో పదేండ్లు రాష్ట్రాన్ని ఏలుతుంది.

విద్యను ఉన్నతంగాతీర్చిదిద్దడమే నా ఆశయం

ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నది నా ఆశయం. ఎమ్మెల్యే సహకారంతో ఆయా మండలాల్లో కొత్త కాలేజీలు కట్టించేందుకు కృషి చేస్తాను. గత ప్రభుత్వం విద్య, వైద్యం, ఉద్యోగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ప్రభుత్వం ఆయా రంగాలపై ముందుగానే ఫోకస్చేయడం గొప్ప విషయం.



## ఎమ్మెల్యేని కలిసిన రాజధాని ల్యాబ్స్ ఎండీ

**పాలకుర్తి, విశాలభారతి:** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డిని మండలంలోని వావిలాల వాసి, రాజధాని ల్యాబ్స్ (క్వాలిటీ కంట్రోల్) ఎండీ అనపర్తి రాజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఝాన్సీరెడ్డి నివాసంలో శుక్రవారం రాజ్ కుమార్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హయాంలో పాలకుర్తి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని రైతులు, మహిళలు, నిరుద్యోగులు, యువకులు ఇలా ప్రతి వర్గానికి మేలు జరిగేలా చొరవచూపాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.

# ఆధార్ అప్డేట్ కేంద్రాలు పెంచాలి

**బార్లు తీరిన జనం పట్టణం మొత్తంలో పనిచేస్తున్న ఒకే కేంద్రం**



**భద్రాచలం, విశాలభారతి:** ఆధార్ అప్డేట్ కేంద్రాలు భద్రాచలంలోని తాటుకుడి సెంటర్ పెద్ద పోస్ట్ ఆఫీస్ దగ్గర ఒక్కటే పని చేస్తుందని అది కూడా పదికి మించి ఎక్కువ అప్లికేషన్ తీసుకోకపోవడం వలన భద్రాచలం పట్టణంలోని ప్రజలు ఆధార్ అప్డేట్ కోసం తెల్లవారుజాము నుండి కేంద్రాల వద్ద తిరుగుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణానికి ఆంధ్ర బ్యాంకు వద్ద ఒకటి పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద ఒకటి రెండే ఆధార్ అప్డేట్ కేంద్రాలు ఉండటం వలన అవి కూడా ఒకరోజు పని చేస్తే ఒకరోజు తీయటాలేదని రేపు రామని ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారని ప్రజలు తమకు విన్నవించుకొని బాధకి గురవుతున్నారని ఆమె అన్నారు. అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాలేజీ సెంటర్ పాత మార్కెట్ సెంటర్ అంబేద్కర్ సెంటర్ కొర్రాజుల గుట్ట ఏరియా పాత సినిమా హాల్ సెంటర్ వివిధ ఏరియాల్లో ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయటం వలన ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా సౌకర్యవంతంగా ఉంటుందని ఆమె అన్నారు. పెద్ద పోస్ట్ ఆఫీస్ లో ఉన్న ఒక్క సెంటర్ నడవడం వలన అది కూడా 10 వరకే అప్లికేషన్స్ తీసుకుంటున్నారని వచ్చిన జనాన్ని బయటికి తోసేస్తున్నారని అమర్యాదిగా మాట్లాడటం దురుసుగా ప్రవర్తించడం జరుగుతుందని ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షణలో సెంటర్లు ఏర్పాటు జరగాలని అధికారులు చొరవచూపి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అసౌకర్యం లేకుండా ప్రజల వద్దకే ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనిగత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేయకూడదని అధికారులు దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో నుండి అసంతృప్తి రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు ప్రజలతో గొడవ పడుతూ బయటికి నెట్టేస్తున్న పెద్ద పోస్ట్ ఆఫీస్ కేంద్రం సభ్యులను వెంటనే చర్యలు తీసుకొని నూతన ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా సౌకర్యవంతమైన పాలన అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## శాలిగౌరారంలో పటేల్ వర్ధంతి

**శాలిగౌరారం, విశాలభారతి:** మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు యాడారు. కార్యక్రమంలో రామగిరి గ్రామ ఉపసర్పంచి ఆకుల శ్రీనివాస్, సిరిపంగి రాములు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాస్, కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, చిత్తలూరి శ్రీనివాస్, లోడే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఈకేవైసీ మీ ఇంటి వద్దే

**గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ కి వెళ్ళొద్దు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్**




**చిట్యాల, విశాలభారతి:** గ్యాస్ సిలిండర్ ఈకేవైసీకి గ్యాస్ ఏజెన్సీ ఆఫీసుల వద్దకు రావాల్సిన అవసరం లేదని, డెలివరీ బాయ్‌ల వద్దే ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చని రాష్ట్ర ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి వినియోగదారులకు సూచించారు. కేవైసీ కోసం గుంపులుగా ఆఫీసులకు వచ్చి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఆయన ప్రకటన విడుదల చేశారు.
గ్యాస్ కేవైసీకి ఎలాంటి తుది గడువు నిర్ణయించలేదని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా వినియోగదారుల ఇంటి వద్దకే వెళ్లి కేవైసీ పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించిందని, వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందొద్దని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.500లకే సిలిండర్ హామీ అమలుకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు అందలేదని తెలిపారు. డెలివరీ బాయ్స్ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక యాప్ ద్వారా కేవైసీని పూర్తి చేయొచ్చని సూచించారు. ఒకవేళ ఏదైనా కారణంతో అక్కడ కేవైసీ పూర్తికాని వారే ఏజెన్సీ ఆఫీసులకు వెళ్లాలని కోరారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నకిరేకల్, విశాలభారతి:** మండలంలోని ఓగోడ్ గ్రామానికి చెందిన బోయపల్లి వెంకన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే వీరేశం ఆశీర్వదించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన మొలుగురి సునీల్ కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన చెరుకు సైదులు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు



**భద్రాచలం, విశాల భారతి:** ముంబైలో ఈనెల 21 నుండి 25 వరకు జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి ఇద్దరు క్రీడాకారులు ఒక క్రీడాకారిణి ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. నవంబర్ నెలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పథకాలు సాధించిన ఈ ముగ్గురికి జాతీయ స్థాయి పోటీలకు అవకాశం దొరికినట్లు తెలిపారు, 74 కేజీల విభాగంలో మామిడి భూమిక, 59 కేజీల విభాగంలో, సరియం భరత్, 105 కేజీల విభాగంలో, గాలి రామ్మోహన్ రావు, ఎంపికైనట్లు తెలిపారు, ఈ ఎంపికైన క్రీడాకారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి టీం, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జాతీయస్థాయి పవర్ లిఫ్టర్, మహంతి వెంకటకృష్ణ అభినందించారు.



## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్స్
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట,విశాలభారతి:** దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం సమకూరుస్తుందని వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ అన్నారు. 2016లో పార్లమెంటులో వికలాంగుల కొరకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడం జరిగిందని త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ రెవెన్యూ పంచాయతి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులకు ఈ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు. సాధారణ ఎన్నికలలో వికలాంగుల కొరకు సూర్యాపేట జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయనైననుదని జిల్లాలో దివ్యాంగుల కొరకు స్పీట్ ఆక్టివిటీస్ పెట్టడం జరిగిందని బ్రెయిలీ చైన్ భాషలలో కూడా వికలాంగులకు అవగాహన కల్పించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ప్రపంచంలో ఎందరో దివ్యాంగులు సైంటిస్టులు కవులు ఉన్నారని లూయి బ్రెయిలీ హెలెన్ కెల్లర్ సూరదాసు వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వికలాంగుల పై వచ్చే సమస్యలను కూడా ప్రత్యేకంగా స్వీకరించడం జరుగుతుందని వాటిని వెంటనే పరిష్కారిస్తున్నామని, మీ సేవలో సదరన్ సర్టిఫికెట్స్ ప్రమోషన్ పై జరుగుతున్న ఇబ్బందులను అధికారులతో విచారణ జరిపిస్తామని కలెక్టర్ తెలిపారు.

## సొసైటీల బలోపేతానికి కృషి

- జిల్లాను పాల ఉత్పత్తులలో ముందుంచాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.




**సూర్యాపేట,విశాలభారతి:** జిల్లాలో ఉన్న సొసైటీల బలోపేతానికి సంబంధిత అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మొదటి సరిగా ప్రభుత్వం జిల్లా కో ఆపరేటివ్ డేవలెప్మెంట్ కమిటీ ఏర్పాటు సందర్భంగా సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి పనిచేయవలసి ఉంటుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో సొసైటీలు, కో అపరేటివ్ మూమెంట్స్ బలోపేతం చేయుటకు నియమించిన కమిటీ ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఈ కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ తో పాటు కన్వీనర్ కమ్ సభ్యులు డి.సి.ఓ అలాగే సభ్యులుగా డి.ఏ. ఓ, డి.ఏ.హెచ్.ఓ, ఎఫ్.డి.ఓ, నాబార్డ్ అధికారులు అలాగే వివిధ డైరీ సభ్యులు ఉంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న వివిధ సొసైటీలు, కో అపరేటివ్ పరిధిలో ఉన్న బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. త్వరలో జిల్లాలో ఉన్న డైరీ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ లో 160 సొసైటీలకు 115 సొసైటీలకు ఎన్నికలు నిర్వహించామని అలాగే మిగిలివున్న సొసైటీలకు ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అలాగే 24 మంది పర్సనల్ ఇంఛార్జీలను నియమించుకోవాలని సూచించారు.



## గోవిందమాల మహా మండల పూజ

- 25 సంవత్సరాల రజతోత్సవ కార్యక్రమాలు
- హాజరుకానున్న అహోబిల రామానుజ జీయర్ స్వామి

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం గోవింద మాల దీక్ష స్వీకరణ చేసిన భక్తుల ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరం గోవిందమాల దీక్ష ప్రారంభమై 25 సంవత్సరాల రజతోత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర కలశాభిషేక మహోత్సవం (1008 కలశములతో అభిషేకం) శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబల రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శనివారం ఉదయం 9 గంటల నుండి శ్రీ చిన్న జీయర్ స్వామి వారి ఆశ్రమం నుండి విచ్చేసిన వేద ఆగమ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహ పాత్రులు కావలసిందిగా వారు కోరారు.

## హరికృష్ణ సామాజిక సేవలు అభినందనీయం



**నకిరేకల్ ,విశాలభారతి:** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడి హరికృష్ణ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరికృష్ణ జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శిగా ఉండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడని గ్రామాలలోని యువకులు సామాజిక సేవ కార్యక్రమంలో ముందుండాలని కోరారు.



## కదం తొక్కిన తపాల ఉద్యోగులు

**పోస్టల్ ఎస్పికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన గ్రామీణ తపాల ఉద్యోగులు**

**సూర్యాపేట, విశాలభారతి:** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామీణ తపాల ఉద్యోగ సంఘాలు ఎఐ జిడిఎస్ యు, ఎన్ యు జిడిఎస్ యు, ఎన్ ఎఫ్ పిఇ జిడిఎస్ ఆధ్వర్యంలో జిడిఎస్ ఉద్యోగులు సూర్యాపేట పట్టణంలో హెడ్ పోస్టాఫీసు నుండి కొత్త బస్టాండు వరకు తిరిగి తపాల శాఖ ఎస్పి కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సూర్యాపేట తపాల శాఖ ఎస్పి పోస్టల్ ఇన్స్పెక్టర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామీణ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని , సమ్మెలో పాల్గొన్న వారిని విధుల నుంచి తొలగించడానికి నిరసనగా ఉత్తర్వుల కాపీలను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు నాగరాజు, రవి, మదన్, లింగయ్య, సంజీవ, మిధున్,వెంకటాచారి, పుల్లయ్య, తిరుపతయ్య, అఖిల, దివ్య, మేరి, రమ్యశ్రీ, చేతన నేషిన్ తదితరులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు త్యాగం ఆదర్శనీయం

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి**

**కోదాడ,విశాల భారతి:** ప్రత్యేక తెలుగు రాష్ట్రల సాధన కొరకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు ఆధ్వర్యంలో కోదాడలోని పాత మండల పరిషత్ కార్యాలయం, ప్రధాన రహదారిపై ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. న్యాయమైన హక్కుల కోసం ఆత్మ బలిదానం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, గరిణే కోటేశ్వరరావు,గరిణే శ్రీధర్, ఓరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకట నారాయణ, తెల్లాకుల వెంకటేశ్వర్లు, పందిరి సత్య నారాయణ, యాద సుధాకర్, పబ్బా గీత, హుస్సేన్ రావు, బండారు శ్రీను, సాయి చల్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## చేయూతతో పోలీస్ కుటుంబాలకు అండ

**ఎస్పి రాహుల్ హెగ్డే**

**సూర్యాపేట, విశాలభారతి:** పోలీస్ శాఖలో సిబ్బంది కోసం అమలు చేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నదని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే అన్నారు. సూర్యపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎ ఎస్ఐ అంజయ్య గారు అనారోగ్యంతో ఆకాలంగా మృతి చెందారు. పోలీసు కుటుంబ సంక్షేమంలో భాగంగా అంజయ్య గారి కుటుంభ సభ్యులకు కు రెండు లక్షల రూపాయల చెక్కును చేయూత పథకం ద్వారా జిల్లా పోలీసు కార్యాలయం నందు శుక్రవారం ఎస్పీ గారు అందచేశారు. ఈ చేయూత పథకానికి ప్రతి నెల విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని అభినందిస్తున్నాము అని తెలిపినారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, ఆర్ ఎస్ ఐ అశోక్ ఉన్నారు.

## సామెల్ కు శుభాకాంక్షలు తెలిపిన అశోక్



**నూతనకల్, విశాలభారతి:** ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో గెలుపొందిన ఎమ్మెల్యేగా నియామతలైన తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామెల్ ను మండల ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ మరికంటి అశోక్ శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసనం కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలందరికీ లబ్ధి చేరుస్తూ ముందుకు తీసుకువెళ్లాలని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

- నెలసరిలో మహిళా ఉద్యోగులకు సెలవులు రద్దు
- కనికరం లేకుండా తిరస్కరించడం నిరుత్సాహపరిచింది
- సెలవు ఇవ్వకుండా.. కొట్టిపారేయడం సరికాదు
- ఎమ్మెల్సీ కవిత



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** నెలసరి సమయంలో మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేందుకు తెచ్చిన ప్రతిపాదనను కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ కనికరం లేకుండా తిరస్కరించడం నిరుత్సాహపరిచిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఒక స్త్రీగా అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికావని, నెలసరి సమయంలో మహిళ పడే బాధను ఒక మహిళే అర్థం చేసుకోకుండా మాట్లాడటం సరికాదన్నారు. నెలసరి అనేది ఒక బయాలాజికల్ చర్య, వేతనంతో కూడిన సెలవును తిరస్కరించడం అసంఖ్యాకమైన మహిళల బాధను విస్మరించినట్లేనని కవిత పేర్కొన్నారు. నెలసరి వైకల్యం కాదని, అదొక సహజ ప్రక్రియే అయినప్పటికీ ఆ సమయంలో మహిళలు పడే బాధను గమనించి సెలవు మంజూరు చేయాలని కోరాల్సింది పోయి, ఆ విషయాన్ని కొట్టిపారేయడం సరికాదని కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా ఉద్యోగులకు నెలసరి సమయంలో సెలవులు ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, సంక్షేమ శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరేకించారు. రాజ్యసభలో ఎంపీ మనోజ్ కుమార్ ఝా అడిగిన ప్రశ్నకు స్మృతి ఇరానీ సమాధానం ఇచ్చారు. మహిళకు నెలసరి అనేది వైకల్యం కాదన్న ఆమె అది జీవితంలో అదొక సహజ ప్రక్రియ అన్నారు. ఈ నెలసరి సెలవులు పని ప్రదేశంలో వివక్షతకు దారితీయొచ్చని వెల్లడించారు. అలాకే నెలసరి సమయంలో మహిళలు పాటించాల్సిన శుభ్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ఆరోగ్యశాఖ ముసాయిదా తీర్మానాన్ని రూపొందించిందని చెప్పారు. దీని ద్వారా మహిళల్లో చైతన్యం కలిగించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే 1019ఏళ్ల అమ్మాయిల్లో వివిధ కార్యక్రమాల ద్వార నెలసరి శుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న ప్రమోషన్ ఆఫే మెన్స్ట్రువల్ హైజీన్ మేనేజ్మెంట్ స్రీన్ గుర్తించి గుర్తు చేశారు.నెలసరి సెలవు అంశంపై డిసెంబరు 11వ తేదీనా పార్లమెంటులో ఒక నివేదిక ప్రవేశపెట్టారు. దానిని ఆరోగ్యశాఖ సమీక్షించాల్సి ఉండగా, ఈ క్రమంలోనే మంత్రి స్మృతి ఇరానీ స్పందించారు. కొద్దిరోజుల క్రితం కూడా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అడిగిన ప్రశ్నకు స్మృతి ఇరానీ సమాధానం ఇస్తూ, అన్ని సంస్థల్లో వేతనంతో కూడిన నెలసరి సెలవును తప్పనిసరిగా ప్రకటించాలనే ప్రతిపాదనను ప్రస్తుతానికి ప్రభుత్వ పరిశీలనలో లేవన్నారు. రుతుస్రావం అనేది స్త్రీలలో ఒక శారీరక ప్రక్రియ కానీ కొద్దిమంది మహిళలు మాత్రమే డిస్మెనోరియా వంటి సమస్యలతో బాధపడుతుంటారని తెలిపారు. చాలా వరకు ఇలాంటి సమస్యలు మందులు ద్వారా నయం చేసుకోవచ్చని వెల్లడించారు





# అధికారంలో ఉన్నా లేకున్నా.. ధర్మపురి ప్రజల కోసమే తపన

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ఈగ కూడా వాలనీయ
- పార్లమెంట్ ఎన్నికల రూపంలో పరీక్షలు రాబోతున్నాయి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ధర్మపురి ప్రజల కోసమే తన తపన అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఓడిపోయామని కార్యకర్తలు కుంగిపోరాదని.. అధికార పార్టీకి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. వరుసగా విజయాలు సాధించినప్పుడు ఎగురలేదు.. ఓడినప్పుడు బాధపడనన్నారు. ప్రజల తీర్పుకు శిరసావహించుడే.. బీఆర్ఎస్ కార్యకర్తలపై ఈగ కూడా వాలనీయనని స్పష్టం చేశారు. "సౌమ్యుడు, మెతకమనిషి "అనేది ఒకవైపు మాత్రమే.. ఇవ్వన్నీ పక్కనబెడితే ఎదుటివారు తట్టుకోవడం కష్టమని అన్నారు.ఎన్నికల ఫలితాల తర్వాత ధర్మపురి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశానికి రాగానే కార్యకర్తలు ఉద్వేగానికి గురై గుండెల నిండా దుఃఖంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎట్టిపరిస్థితుల్లో కుంగిపోరాదని ధైర్యం చెప్పారు. ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల గురించి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. ప్రతి కార్యకర్త తానే అభ్యర్థి అనుకుని పనిచేశారని తెలిపారు. కానీ దురదృష్టవశాత్తు ఓడిపోయామని అన్నారు. బీఆర్ఎస్‌కు ఒడిదొడుకులు కొత్తకాదని, రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల రూపంలో పరీక్షలు రాబోతున్నాయని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకుపోదామని పిలుపునిచ్చారు.ఈశ్వర్ అంటే సౌమ్యుడు, మెత్తటి మనిషి, అనే భావనతో కొందరు హద్దులు మీరితే ఊరుకునేది లేదని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. సౌమ్యుడు, మెతక మనిషి అనేది ఒక కోణం మాత్రమేనని.. మరో కోణం నుంచి చూస్తే తట్టుకోలేరని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడినా, వారిని ఇబ్బందులకు గురుచేసినా ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోనన్నారు. ధర్మపురి నియోజవర్గం నుంచి నాలుగు సార్లు గెలిచినా ఎవరినీ నొప్పించలేదని, ఆ పరిస్థితి తీసుకురావద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. ఓడినా, గెలిచినా ధర్మపురి నియోజకవర్గ ప్రజల కోసమే పనిచేస్తానని, తాను ఈ స్థాయికి అంత సులువుగా రాలేదని నిప్పుల్లో నడిచి వచ్చానని కొప్పుల గుర్తు చేశారు. సందర్భం, పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడమే తన పాలసీ అన్నారు. ప్రజలను మభ్యపెట్టి, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వానికి కొంత టైం ఇద్దామని, వాళ్ళిచ్చిన హామీల అమలులో విఫలం అయితే ప్రజా గొంతుక అవుదామన్నారు.ధర్మపురిలో మన నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారనీ, మనలో ఏమైనా లోపాలు ఉంటే ఆత్మపరిశీలన చేసుకొని సమీక్షించుకుందామని సూచించారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, పోరాటాలు కొత్త కాదని అన్నారు. భవిష్యత్ బీఆర్ఎస్‌దేనని, కేసీఆర్ దమ్మున్న నాయకుడు గనుకే తెలంగాణ వచ్చిందని గుర్తుచేశారు.. ప్రభుత్వంలోకి రాలేకపోయామనే బాధ లోపల ఉన్నా ...కార్యకర్తలు దాన్ని మరచిపోయి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో జయాపజయాలు సహజమని, బీఆర్ఎస్ త్యాగాల పార్టీ అని.. పదవులను గడ్డి పోచల్లా వదలి పెట్టామని గుర్తుచేశారు. కొన్ని రోజుల్లోనే ఏది మంచో ఏది చెడో ప్రజలు గుర్తిస్తారన్నారు. బీఆర్ఎస్ పాలక పక్షంలో ఉన్నా విపక్షంలో ఉన్నా ఎపుడూ ప్రజల పక్షమేననీ, కష్టపడి పని చేసి ..కలసి కట్టుగా పని చేసి ముందుకుసాగుదామని పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో పార్టీ కోసం పని చేసిన అన్ని స్థాయిల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకందరికి ఈశ్వర్ ధన్యవాదాలు తెలిపారు.



# త్వరలో బీఆర్ఎస్ కనుమరుగు

- సెమీ ఫైనల్ లో కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి సమాధానం
- ఫైనల్ లో గెలిచేది బీజేపీయే..
- కిషన్ రెడ్డి మార్పు కేవలం ప్రచారమే..
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు కాబోతుందని, ఆ పార్టీ మనుగడ కూడా కష్టమేనని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్‌బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని వెల్లడించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్ ప్రజలు కాంగ్రెస్ ప్రకటించిన ఉచితాలను తిరస్కరించారని వ్యాఖ్యానించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ అనుకూలత కారణంగానే విజయం దక్కిందని లక్ష్మణ్ పేర్కొన్నారు. సెమీ ఫైనల్ లో కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి సమాధానమిచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఫైనల్(లోక్ సభ ఎన్నికల్లో)లో కూడా బీజేపీయే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు అందరూ ఓబీసీ వ్యతిరేకులేనని లక్ష్మణ్ విమర్శలు చేశారు. దక్షిణ, ఉత్తర భారతం అంటూ విభజించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ధ్వజమెత్తారు. ఉత్తర భారత ఓటర్లను కించపరిచేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఫైరయ్యారు. ద్రవిడ, ఆర్య అంశాన్ని తెరమీదకు తెచ్చి కాంగ్రెస్ పబ్బం గడుపుకుంటోందని విరుచుకుపడ్డారు. మోడీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి రావడం పక్కా అని, బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలపడం మోడీ గ్యారెంటీ అని లక్ష్మణ్ అన్నారు. ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. ఇకపోతే టీబీజేపీ అధ్యక్షుడి మార్పు కేవలం ప్రచారం మాత్రమేనని లక్ష్మణ్ కొట్టిపారేశారు. అధ్యక్షుడిని మార్చబోరని చెప్పారు.

# భూమిని స్వాధీనం చేసుకోవాలి

**మరిపెడ, విశాలభారతి:** మండల కేంద్రంలో 2007లో సర్వేనంబర్ 295/2 పౌరసరఫరాల సంస్థకు ఏకరం రెండు గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించారు. దీనిని కొంతమంది దళారులు అన్యక్రాంతంగా ఆక్రమించుకొని పరారి కూడా నిర్మించారు. కాబట్టి ఇట్టి భూమి హద్దులు నిర్ణయించి పూర్తిస్థాయిలో సర్వే చేసి అన్యకాంతమైన భూమిని స్వాధీనం చేర్చుకొని పౌరసరఫరాల సంస్థకు అప్పగించాలని సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ ,స్థానిక ఎమ్మార్వో వినపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎం డి అబ్దుల్ ,రషీద్, యాకన్న, దయాకర్, వెంకన్న, పాల్గొన్నారు.



# రిమ్స్ లో కొనసాగుతున్న ఆందోళ

- కొనసాగుతున్న జూడాల స్ట్రైక్
- బయట వ్యక్తుల దాడులతో కలకలం
- ఆదిలాబాద్ లో ఉద్రిక్తత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఆదిలాబాద్ రిమ్స్ లో వైద్య విద్యార్థులపై దాడి వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. రెండో రోజు కూడా జూనియర్ డాక్టర్లు విధులకు దూరంగా ఉంటూ ఆందోళన కొనసాగించారు. అత్యవసర సేవలకు తప్ప మిగిలిన సేవలకు హాజరు కాబోమని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే వైద్య విద్యార్థులపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. డైరెక్టర్ పైనా కేసు నమోదైంది. రిమ్స్ హాస్టల్ ఆవరణలోకి బయటి వ్యక్తులను తీసుకొచ్చి దాడి చేయించిన ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి కుమార్ ను టర్మినేట్ చేశారు. అయితే, డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతవరకూ ఆందోళన ఆపేది లేదని స్పష్టం చేశారు.

**రంగంలోకి విచారణ కమిటీ**

మరోవైపు, రిమ్స్ మెడికోలపై దాడికి సంబంధించి విచారణ కమిటీ రంగంలోకి దిగింది. డీఎంఈ ఆదేశాలతో నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రొఫెసర్లు శివప్రసాద్, వీవీ రావ్ బృందం రిమ్స్ కు చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ విచారణ చేస్తామని స్పష్టం చేశారు. అసలు బయటి వ్యక్తులు హాస్టల్ లోకి ఎందుకు వచ్చారు.? వైద్య విద్యార్థులపై దాడి ఎందుకు చేశారు.? దాన్ని ప్రోత్సహించింది ఎవరు.? ఎవరి ప్రమేయం ఎంత ఉంది.? అనే అంశాలపై పూర్తి విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. పూర్తి నివేదికను ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు.ఇదీ జరిగిందిఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో బుధవారం అర్ధరాత్రి వైద్య విద్యార్థులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. రిమ్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కుమార్ కొందరి బయటి వ్యక్తులను తీసుకొచ్చి మెడికోలపై దాడికి పాల్పడగా పలువురికి గాయాలయ్యాయి. దీంతో వైద్య విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని జూనియర్ డాక్టర్లకు నచ్చచెప్పిన వినలేదు. ఈ క్రమంలో రిమ్స్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. గాయపడిన మెడికో కవిరాజ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడికి పాల్పడిన రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతి కుమార్, వసీం ఇతరులపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో వైద్య విద్యార్థులపై దాడి ఘటనకు సంబంధించి కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారు. గురువారం రిమ్స్ కళాశాలను సందర్శించిన కమిటీ ఘటనకు సంబంధించి ఆరా తీశారు. బయటి వ్యక్తులు లోపలికి రాకుండా రిమ్స్ లో భద్రత పెంచుతామని డైరెక్టర్ తెలిపినా వైద్య విద్యార్థులు శాంతించడం లేదు. డైరెక్టర్ ను మారిస్తేనే అందరికీ సరైన న్యాయం జరుగుతుందని పట్టుబడుతున్నారు.

# ధర్నా చౌక్ లో ఆంక్షల్లేవు అంతా మీ ఇష్టం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఇందిరా పార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో ఆందోళనలు, నిరసనలపై ఇప్పటి వరకూ ఆంక్షలుండేవి. ఇకపై ఆ ఆంక్షలేవీ లేకుండా కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సూచన మేరకు ధర్నా చౌక్ ని యధావిధిగా కొనసాగిస్తామంటున్నారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్త శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం ఆయన ధర్నాచౌక్ ని పరిశీలించారు. అనంతరం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ధర్నాచౌక్ వ్యవహారంలో ఆంక్షలు ఉండబోవన్నారు.ధర్నా చౌక్ లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని చెప్పారు పోలీస్ కమిషనర్ కొత్త శ్రీనివాస్ రెడ్డి. ధర్నా చౌక్ లో ఎవరైనా ఆందోళనలు చేపట్టవచ్చని, ధర్నాలు జరిగే సమయంలో రోడ్లను మూసివేసే ప్రసక్తి కూడా లేదన్నారు. ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా ధర్నాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని స్పష్టం చేసారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ధర్నాలు చేపట్టవచ్చని చెప్పారు.



**నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి..**

నగరంలో రెండు రోజులుగా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. అసెంబ్లీ కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగిన మాట వాస్తవమే అని, అయితే ట్రాఫిక్ ను పూర్తిగా క్లియర్ చేసేందుకు తమ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నారని చెప్పారు సీపీ శ్రీనివాస్ రెడ్డి. ప్రజావాణి జరిగే సమయంలో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు.ప్రజావాణి కోసం వచ్చే ఫిర్యాదు దారులకు సౌకర్యాలు మెరుగు పరుస్తున్నామని చెప్పారు.



# మాకు గది కేటాయించండి

- అసెంబ్లీ లాబీ, బయట కూడా ఛాంబర్ కేటాయించండి
- స్పీకర్ కు బీజేపీ ఎమ్మెల్యేల వినతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** అసెంబ్లీ లాబీలో, బయట కూడా తమకు ఛాంబర్ కేటాయించాలని బీజేపీ ఎమ్మెల్యేలు కోరారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. వారి వినతి మేరకు పలు గదులను వారిని పరిశీలించాల్సిందిగా సూచనలు చేసినట్లు తెలిసింది. గతంలో బీజేపీ ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా గది కేటాయించలేదు. అసెంబ్లీ నియమ, నిబంధనల ప్రకారం ఒక పార్టీ నుంచి కనీసం ఐదుగురు సభ్యులు ఉంటేనే గది కేటాయిస్తారనే నిబంధన ఉండటంతో గతంలో వారికి గదిని కేటాయించలేదు. ఇప్పుడు బీజేపీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలున్న నేపథ్యంలో వారికి లాబీతో పాటు బయట కూడా బీజేపీ ఎల్పీ ఛాంబర్ కేటాయించనున్నారు.



# పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**

**తొర్రూర్ ,విశాలభారతి:** అన్నదానం మహాదానమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నేత హనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ రెండవవార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,యువజన నేత తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు కేంద్రంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం, దైవత్వమని తెలిపారు. అన్నదానం, రక్తదానం రెండు గొప్ప దానాలని, అన్నదానం సాటి మనిషి కడుపు నింపుతుందని,రక్తదానం సాటి మనిషి ప్రాణాలు కాపాడుతుందన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్ ను ఝాన్సీ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కౌన్సిలర్లు భూసాని రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు మనదే.. ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలి

**బోయినపల్లి వినోద్ కుమార్**

**విశాల భారతి,హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనరంజకంగా పాలన సాగించినప్పటికీ కొద్ది తేడాతో ఓడిపోయామని, ప్రజా క్షేత్రంలోకి వెళ్లి స్థానిక సంస్థలు, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతూ ముందుకు సాగుదామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని రామడుగు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వినోద్ కుమార్ హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి గల కారణాలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పాలనలో జరిగిన చిన్న చిన్న లోపాలతోనే పార్టీ ఓటమిని చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. లోపాలను సరిచేసుకొని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో దేశంలోనే రాష్ట్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, ఆదాయ వనరులను మెరుగుపరచుకోవడంలో దేశంలోనే రాష్ట్రం రెండో స్థానంలో ఉందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడుదామన్నారు.



# సొంత పార్టీ నేతలను కించపరిస్తే వేటు తప్పదు

- పార్టీ ప్రచారం కోసమే సోషల్ మీడియాను వినియోగించాలి
- జిల్లా అధ్యక్షులు, ఇన్ చార్జీల సమావేశంలో కిషన్ రెడ్డి, చుగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం అనంతరం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ తరుణ్ చుగ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్ చార్జీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పులను పార్లమెంట్ ఎన్నికల్లో చేయకూడదని వారు హెచ్చరించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహించేదెవరని ఇన్ డైరెక్ట్ గా కిషన్ రెడ్డిపై పలువురు నేతలు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. దీన్ని అధిష్టానం సీరియస్ గా తీసుకున్న నేపథ్యంలో తరుణ్ చుగ్, కిషన్ రెడ్డి జిల్లా అధ్యక్షులకు, ఇన్ చార్జీలకు వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సొంత పార్టీ నేతలను కించపరిస్తే ఎవరైనా సరే వేటు తప్పదని హెచ్చరించినట్లు టాక్. నేతలను సోషల్ మీడియాల్లో పొగిడేది ఎవరు? కించపరిచేది ఎవరనేది ఎప్పటికప్పుడు హైకమాండ్ గమనిస్తోందని వారు సూచనలు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై అధిష్టానం సీరియస్ గా ఉందని వారికి వివరించినట్లు సమాచారం. పార్టీ ప్రచారం కోసమే సోషల్ మీడియాను వినియోగించాలని దిశానిర్దేశం చేసినట్లు వినికిడి.




## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

**కోదాడ, విశాల భారతి:** అమరజీవి పొట్టి శ్రీరాములును నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలని పలువురు వాసవి క్లబ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వాసవి యూత్ క్లబ్ కోదాడ పట్టణ అధ్యక్షులు బెలిదె భరత్ కుమార్ ఆధ్వర్యంలో పాత మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ సెక్రటరీ ఉప్పల నవీన్, అడ్వైజర్ ఇమ్మడి అనంత చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ గుడుగుంట్ల నాగా అఖిల్, బండారు శీను, పబ్బా గీత, గరినే శ్రీధర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి కోసం పోరాడిన మహాపురుషుడు

**బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు**



**మునగాల, విశాల భారతి:** ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ మునగాల ఆధ్వర్యంలో శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మునగాల మండల కేంద్రములోని రచ్చబండ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల సాధన కోసం చేసిన ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరవలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాపర్తి మణికంఠ కుమార్, చక్కా కిషోర్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్ , పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, కందిబండ మంగేష్, గన్నవరపు వెంకన్న, బోనాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉక్కు మనిషి పటేల్

**తొర్రూర్ ,విశాల భారతి:** భారత మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఈరోజు తొర్రూర్ లో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు, జనగామ జిల్లా ఇంచార్జి యాప సీతయ్య మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్య అనంతరం చీలికలు, పీలికలు గా ఉన్న సంస్థానాల ను దేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యత కోసం క్రృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.565 సంస్థానాల ను భారత దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ పటేల్ గారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రదాని నరేంద్ర మోడీ గారు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు అని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో ఉన్న తెలంగాణా ప్రజలకు ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నిజాం మెడలు వంచి విముక్తి కల్పించారని తెలిపారు. సర్దార్ పటేల్ స్పూర్తితో ప్రతీ ఒక్కరూ జాతి సమైక్యత కోసం క్రృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా,మండల నాయకులు మంగళపెల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, కాగు నవీన్, జలగం రవి తదితరులు పాల్గొన్నారు.



## 17 నుంచి అంబేద్కర్ తృతీయ క్రికెట్ టోర్నమెంట్

**అశ్వాపురం, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అంబేద్కర్ నగర్ లో ఈ నెల 17 నుండి అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మండలస్థాయి డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ తృతీయ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు టోర్నీ నిర్వహకులు గొల్లపల్లి నరేష్ కుమార్, మురికిపూడి నాగరాజు, ఆంలోత్ సురేష్, కొమ్ము మహేష్, పేరాల దుర్గాప్రసాద్ తెలిపారు. 16వ తారీఖు మధ్యాహ్నంలోగా ఎంట్రీలు నమోదు చేసుకోవాలని క్రీడాకారులకు తెలియజేశారు, మ్యాచ్లు టెన్నిస్బల్తో నిర్వహిస్తామని, ఎంట్రీ ఫీజు 1000రూపాయలు చెల్లించాలని తెలిపారు. ప్రథమ బహుమతి 16వేల రూపాయలు ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ద్వితీయ బహుమతి 12వేల రూపాయలు అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద మరియు గొందిగూడెం సర్పంచ్ పాయం భద్రమ్మ, షీల్డు దాన ధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ స్పాన్సర్ చేస్తున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9110501150, 7780366151,8106454541, 9906519308 సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**సైదాపూర్, విశాల భారతి:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో దివ్యాంగుల సేవలను గుర్తించి సైదాపూర్ మండలం గొడిశాల గ్రామానికి చెందిన చల్లూరి రాజును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కనమల్ల విజయ్, డిడబ్ల్యూఓ సరస్వతి, మెప్మా పిడి రవీందర్, వివిధ దివ్యాంగుల సంఘాల సాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాండ్ల తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**తొర్రూర్, విశాల భారతి:** పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, హనుమాండ్ల తిరుపతిరెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనం నందు తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో తిరుపతిరెడ్డి కేక్ కట్ చేశారు .ఈ శుభ పరిణామాన్ని ఉద్దేశించి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. నా పుట్టినరోజు వేడుకలను మీ అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందాన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు విలేకరులందరికీ నా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరి తరపున, జన్మదిన శుభాకాంక్షలు తెలపడమే కాకుండా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్తూరి పూర్ణచందర్, ఎండి అమీర్, బందు మహేందర్, పెందోట కిషన్,శ్రీనివాస్ కార్తీక్,యశ్వంత్,గాడి కృష్ణ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.





## మత్స్యరంగంలో మహిళలు రాణించాలి

**జిల్లా ఉపాధ్యక్షులు పెసర కుమారస్వామి ముదిరాజ్**

**సైదాపూర్, విశాల భారతి:** మత్స్య రంగంలో మహిళలు ముందుకు రాణించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్ అన్నారు. శుక్రవారం వెన్నంపల్లి మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను ఎన్నికల అధికారి నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మహిళా మత్స్య పరిశ్రమిక సహకార సంఘం అధ్యక్షులుగా నెల్లి వినీషా, ఉపాధ్యక్షులుగా రేగుల సుజాత, కార్యదర్శిగా పెసర మంజుల, కోశాధికారిగా పెసరు అలేఖ్య, డైరెక్టర్లుగా పెసరు వనమాల, పెసర సరోజన, పెసర స్వరూప, అన్నవేని రేణుక, నెల్లి శారదలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు, ముదిరాజ్ నాయకులు నెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, పెసర కొమురయ్య ముదిరాజ్, రేగుల తిరుపతి ముదిరాజ్, రేగుల చంద్రమౌళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించా

**రాష్ట్ర పరిశీలకులు, జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి**

**సైదాపూర్, విశాల భారతి:** ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని పిల్లల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలని ఎఫ్ ఎల్ ఎన్ రాష్ట్ర పరిశీలకులు ఓపెన్ స్కూల్ జాయిన్ డైరెక్టర్ సోమిరెడ్డి పేర్కొన్నారు. సైదాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని వారు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పూర్తి సంసిద్ధతతో పాఠశాలల్లో పాఠ్యాంశ బోధన జరగాలన్నారు. తెలుగు ఆంగ్ల భాషల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలను సమగ్రంగా వినియోగించుకోవాలన్నారు. సమయసారిణిలో విధిగా లైబ్రరీ పీరియడ్ కేటాయించాలని విద్యార్థులకు సులభతరంగా పాఠాలు అర్థమయ్యేలా టిఎల్ఎం ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి మండల నోడల్ అధికారి కట్టా రవీంద్ర చారి, గొడిశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ, డైట్ సిపిడి రిసోర్స్ పర్సన్ ఎన్ శ్రీధర్ మండల రిసోర్స్ పర్సన్లు సోరుపాక ఐలయ్య, జి. రత్నాకర్ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం 6 గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తుంది

**దేవరుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**



**దేవరుప్పుల, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీలలో ఇప్పటికే 2 గ్యారెంటీలను అమలుచేయగా మిగతా 4 గ్యారంటీలను 100 రోజుల్లో అమలుచేస్తుందని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను దశలవారిగా అమలు చేస్తున్న క్రమంలో కొందరు తొందరపడి సోషల్మీడీయాలో అనవసరమైన పోస్టులు పెట్టి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. మహాలక్ష్మి పథకం దరఖాస్తు నమూనాల పేరిట గ్యాస్ సిలండర్ కోసం ఈకెవైసీ పేరిట ప్రజలు తొందరపడి మీసేవ,ఆన్లైన్ కేంద్రాల తోపాటు గ్యాస్ కార్యాలయాలకు పోవద్దని తెలిపారు. ప్రభుత్వ జిల్లా అధికారులు, మండల అధికారులు అధికారిక ప్రకటనలు జారీ చేస్తేనే తప్పా ఆ పథకాల గూర్చి అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడీయాలో వచ్చే సమాచారంతో అనవసరమైన ఆందోళనకు ప్రజలు గురికావద్దని ఆయన తెలిపారు.




## మహానీయుడు పొట్టి శ్రీరాములు

**మణుగూరు, విశాల భారతి :** మండలంలోని ఆర్య వైశ్య కాలనీలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. తోలుత లయన్స్ క్లబ్ సభ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్ర ఇవ్వాలంటూ ఆమరణ నిరాహార దీక్ష పూనీ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలుగుజాతి సగరువంగా తలెత్తుకు తిరిగేలా చేసిన మహానీయుడు, తెలుగువాడు గొప్పతనాన్ని చాటిచెప్పిన పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు ఆనాడు చేసిన ఎనలేని కృషి ఫలితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పడిందన్నారు రాష్ట్రంలో అంటరానితనం నిర్వహించేందుకు ఆయన కృషి జనలేనిదని ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తెలుగు వాళ్లందరినీ ఏకతాటిపై తెచ్చి తెలుగు వాడి గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న అమరుడు పొట్టి శ్రీరాములు అని వారన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు.



## ఎమ్మెల్యే బత్తుల ప్రమాణ స్వీకారం

**మిర్యాలగూడ, విశాలభారతి:** మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాదులోని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. బత్తుల లక్ష్మారెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందిన తర్వాత వైరల్ ఫీవర్ తో బాధపడటం వల్ల ప్రమాణ స్వీకారం ఆలస్యమైంది. ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లు ఉన్నారు. అనంతరం శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన బత్తుల లక్ష్మారెడ్డి తన సతీమణి బత్తుల మాధవి తోపాటు కుమారులతో కలిసి స్పీకర్ గడ్డం ప్రసాద్ ను సన్మానించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్**



**చిరుమామిడి, విశాల భారతి:** చిగురుమామిడి మండలంలోని నవాబ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను స్థానిక జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి తినీ పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యార్థుల కోరిక మేరకు పదవ తరగతి ప్రత్యేక క్లాసులకు హాజరయ్యే వారికి అక్షర ఫౌండేషన్ నుంచి అల్పాహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బోయిన్ పద్మ, ప్రధానోపాధ్యాయులు రాజయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, బోయిన వంశీకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, బోయిని వేణు గోపాల్ , కాంగ్రెస్ నాయకులు పిల్లి తిరుపతి, బోయిని విజయ్ కుమార్, ఎన్నం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి




**- పిడిఎస్యూ కన్వీనర్ నరసింహ**

**బాల్కొండ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ విద్యాశాఖ మంత్రిని నియమించాలని పిడిఎస్యూ మండల కన్వీనర్ ఎం.నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. రాబోయేది పరీక్షల కాలం, టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలతో పాటు ఎంసెట్, సీపీగెట్ తదితర ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. విద్యాశాఖ అనేది చాలా పెద్ద డిపార్ట్మెంట్ అని రాష్ట్రంలో దాదాపు 41 వేలకు పైగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, అందులో దాదాపు 59 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులను కొత్త ప్రభుత్వం కట్టడి చేయాలని అన్నారు. అదేవిధంగా చాలా పాఠశాలల్లో ,కళాశాలల్లో టీచర్స్, లెక్చరర్ ల కొరత ఉందని,తద్వారా విద్యార్థులకు పాఠ్యంశాలు బోధించేందుకు చాలా ఇబ్బంది అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్,భాను, మహేందర్,సాయితేజ పాల్గొన్నారు.



## దుర్గామాతకు మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ శ్రేణులు

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలంలోని సీతారాంపురం గ్రామంలో మామిడాల యశస్విని రెడ్డి గెలుపును కోరుతూ గత నెలలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే భారీ మెజారిటీతో యశస్విని రెడ్డి గెలుపొందగా ఇచ్చిన మాట ప్రకారమే ఈ రోజు దుర్గమాత అమ్మవారికి తమమొక్కులు చెల్లించిన గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్,గ్రామపార్టీ అధ్యక్షుడు వరికెల రతన్,చీమల బీరయ్య,తదితర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది క్రిష్ణామూర్తి గౌడ్,బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, మాజీ బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన వెంకన్న,బస్వ సోమన్న,ప్రవీణ్,జహంగీర్,ఎలుకపల్లి నాగరాజు,కాంటరీ హరీష్,రెడ్డిరాజుల తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన వేముల

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొనసాగుతున్న తుది దశ సుందరీకరణ, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే రెసిడెన్స్, ఆఫీస్ లను పరిశీలన అనంతరం క్యాంపు కార్యాలయం బయట చేపట్టవలసిన పనులపై ఆర్ అండ్ బి అధికారులకు, వర్క్స్ ఏజెన్సీకి పలు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్.. సీఎం కేసిఆర్ మదిలోంచి పుట్టిన వినూత్న ఆలోచన అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం లోకూడా ఎమ్మెల్యేలకు ఇట్లాంటి క్యాంపు కార్యాలయాలు లేవని చెప్పారు. ప్రజలకు పరిపాలన మరింత చేరువయ్యేందుకు ఎమ్మెల్యేలకు క్యాంపు ఆఫీస్ లు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ కార్మికులకు న్యాయం చేయని సంఘాలను ఓడించండి

**సీఐటియు నాయకులు**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** నేడు పదవి విరమణ కార్మికులు రిటైర్మెంట్ అనంతరం బెనిఫిట్స్ రాక కార్మికులకు ఎదురుచూపులు తప్పడం లేదని, ఇప్పటికీ ఏరియర్స్ లాభాల వాటా దీపావళి బోనస్ సైతం ఇవ్వకుండా యాజమాన్యం ఆలస్యం చేస్తున్నదని సీఐటియు నాయకులు విమర్శించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం శాంతిఖని గని పై అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జడల.ప్రవీణ్ ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ.. గతంలో పదవి విరమణ పొందిన రోజునే కార్మికులకు లభించే ప్రయోజనాలను పొందే వారని, నేడు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పైరవీల మీద దృష్టి సారించి, ఈ విషయంలో ప్రశ్నించలేకపోవడంతో యాజమాన్యం మర్చిపోయిందని అన్నారు. ఇలాంటి వారిని గమనించి నిజాయితీగా ఓటు వేసి న్యాయంగా పనిచేసే సిఐటియు గెలుపులో భాగస్వామ్యమై ఉన్న హక్కులను కాపాడుకోవాలని కార్మికులను కోరారు. అనంతరం బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ మాట్లాడుతూ ఏరియాలో గెలిచిన సంఘాలు సమస్యలు పట్టించుకోలేదని, మైనింగ్ స్టాఫ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నా ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహమ్మద్ ఆరిఫ్, వర్క్ షాప్ పిట్ సెక్రటరీ భరత్, ఆర్గనైజర్ చైతన్య రెడ్డి, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు దూలం శ్రీనివాస్ గని కార్మికులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కని కలిసిన పామేన భీం భరత్

**షాబాద్, విశాల భారతి:** నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క)ని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్, పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ పెంటారెడ్డి, పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను ఉపయోగించుకోవాలి

**20న మండల సోషల్ ఆడిట్.**
**జిల్లా గ్రీవెన్స్ ఆఫీసర్ బెస్త అదాం**

**మరిపెడ, విశాలభారతి:** ఉపాధి పనులు ద్వారా ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు చెందిన పేదలకు ఉపాధి లభిస్తుందని కూలీలు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలని మహాత్మా గాంధీ రూరల్ ఎంప్లాయ్మెంట్ స్కీం జిల్లా గ్రీవెన్స్ ఆఫీసర్ బెస్త ఆదాం అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సోషల్ ఆడిట్ గ్రామసభ సర్పంచ్ జినక మణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెస్త ఆదాం పాల్గొని మాట్లాడుతూ.. ఈ గ్రామంలో ఉపాధి పనులు కోసం సంవత్సరానికి కోటి రూపాయలు ప్రతిపాదనలు పంపిస్తుండగా దానికి తగిన విధంగా పనులు కల్పించలేకపోయారని గ్రామస్థాయిలో ఉపాధి సిబ్బందిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. 2020 డిసెంబర్ నుండి 2023 డిసెంబరు వరకు 3 కోట్ల రూపాయల విలువగల పనులు కల్పించవలసి ఉండగా కేవలం 83 లక్షల రూపాయల పనులు మాత్రమే లేబర్ చేసినట్లు రికార్డుల ద్వారా తెలుస్తుందన్నారు.ప్రజలు పని కావాలని దరఖాస్తు చేసుకోకపోవడంతో అవగాహన లోపం ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతుల కూలీలకు వ్యవసాయ పంట పొలాల్లో పనిచేయుటకు ఉపయోగించుకోని పనులను వేగవంతం చేయాలన్నారు . సూచించారు. అట్లాగే ఈ నెల 20 మరిపెడ మండల కేంద్రంలో మండల సోషల్ ఆడిట్ సభ జరుగుతుందని తెలిపారు. గ్రామ సామాజిక తనిఖీ సభలో డిఆర్పి అనిల్, పంచాయతీ కార్యదర్శిలు నిరోషా, ఎం శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలవాల యాదగిరి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలి

**ఇరిగేషన్, తహసిల్దార్, పోలీస్ శాఖ అధికారులకు ఫిర్యాదు**

**మరిపెడ, విశాల భారతి:** మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో రేగడి మట్టి అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జినక ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జినక ఉపేందర్ మాట్లాడుతూ అబ్బాయి పాలెం గ్రామ వార్డు మెంబర్ కట్ట రవీందర్ జెసిపి ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గత ఎండాకాలంలో ఖరీదు కుంట చెరువు నుండి రేగడి మట్టి గోడ తండాలో అక్రమంగా నిలువజేసి ఆ మట్టిని ఇటుక బట్టీల వ్యాపారులకు అమ్ముతున్నారని ఉపేందర్ ఆరోపించారు. ఒక ట్రాక్టర్ 1800 రూపాయలు చొప్పున ఇటుక పట్టి వ్యాపారులకు అమ్ముకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని ఉపేందర్ అధికారులను కోరారు. ఉపేందర్ వెంట మాజీ ఎంపిటిసి జినక వీరయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ జినక యాక స్వామి, షరీఫ్, చిన్నా ఉప్పీ , అలవాల శ్రీనివాస్, బోడ సోమన్న, బోడ బాలు, తదితరులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి బాధ్యత తో కృషి చేస్తా..

**బిసి సెల్ మాజీ మండల అధ్యక్షుడు**
**పొన్నాల మురళి**



**భీమదేవరపల్లి,విశాలభారతి:** గత 30 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసానని బిసి సెల్ మాజీ మండల అధ్యక్షులు పొన్నాల మురళి ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామానికి చెందిన పొన్నాల మురళి కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ ఛైర్మన్ పదవి ఆశిస్తున్నారు. తనకు ఆలయ కమిటీ ఛైర్మన్ కేటాయిస్తే జనవరి నెలలో వచ్చే జాతర బ్రహ్మోత్సవాలు జయప్రదంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తాను దివంగత మాజీ ఎమ్మెల్యేలు బొమ్మ వెంకన్న, కేతిరి సాయిరెడ్డి, సీనియర్ నేత కేతిరి సుదర్శన్ రెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీలో నడిచానని గుర్తుచేసారు. గతంలో శ్రీ వీరభద్రస్వామి ఆలయ డైరెక్టర్, ములుకనూరు సమ్మక్క సారలమ్మ జాతర డైరెక్టర్ గా సేవలందించానని వివరించారు. కొత్తకొండ ఆలయ ఛైర్మన్ పదవి ఇస్తే సమర్ధవంతంగా దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలకు సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారం రోజుల్లోనే ఆలయ కమిటీ ఎన్నిక జరగవచ్చని తెలుస్తుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు తనకె ఉన్నాయని మురళి ధీమావ్యక్తం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల మురళికే ఛైర్మెన్ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.



# నమ్మిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం
- కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక చర్చలు
- నిస్వార్థ సేవకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**కొందుర్గు,విశాలభారతి:** గడిచిన ఎన్నికల గెలుపోటములతో సంబంధం లేకుండా మున్ముందు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా ముందుకు సాగడానికి నన్ను నమ్మిన కార్యకర్తలందరకీ అండగా ఉంటానని పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కొందుర్గు మండల పరిధిలోని రేగడి చిలమర్రి,ముట్పూర్,ఉత్తరాస్పల్లి, బైరంపల్లి, మహదేవ్ పూర్, పర్వతాపూర్, ఉమ్మెంత్యాల,లాలపేట,గంగన్నగూడ తో పాటుగా వివిధ గ్రామాల్లో కార్యకర్తలతో ముఖాముఖి లో పాల్గొని కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనిషి జీవితంలో గెలుపోటములు సహజమని ఓటమితో గెలుపుకు కావలసిన అన్ని రకాల అనుభవాల్ని పొందడం ద్వారా భవిష్యత్ లో గెలుపును సునాయాసంగా పొందవచ్చని అన్నారు.మన విషయంలో కూడా అది నిజమౌతుందని ఎప్పటిలాగే ప్రజలకు అందుబాటులో ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజల కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే క్రమంలో భాగంగా అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకొని సిద్దంగా ఉండాలని కార్యాకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, బోయ అశోక్, శివా రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, రమేష్,గడ్డమీది రవి, ముష్టి అంజయ్య,పల్లెమోని గోపాల్, రమేష్,సత్య నారాయణ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గొల్ల రాజు,కాటం రాజు, తదితరులు పాల్గొన్నారు.



# భూమిని స్వాధీనం చేసుకోవాలి

**మరిపెడ, విశాలభారతి:** మండల కేంద్రంలో 2007లో సర్వేనెంబర్ 295/2 పౌరసరఫరాల సంస్థకు ఏకరం రెండు గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించారు. దీనిని కొంతమంది దళారులు అన్యక్రాంతంగా ఆక్రమించుకొని పరారి కూడా నిర్మించారు. కాబట్టి ఇట్టి భూమి హద్దులు నిర్ణయించి పూర్తిస్థాయిలో సర్వే చేసి అన్యకాంతమైన భూమిని స్వాధీనం చేర్చుకొని పౌరసరఫరాల సంస్థకు అప్పగించాలని సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ ,స్థానిక ఎమ్మార్వో వినపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎం డి అబ్దుల్ ,రషీద్, యాకన్న, దయాకర్, వెంకన్న, పాల్గొన్నారు.



# భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**
**వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో సర్దార్ పటేల్ చేసిన కృషి అపూర్వమని అన్నారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కాకుండా ప్రస్తుత రోజుల్లో కూడా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలకై కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, శంకర్ రెడ్డి, వినయ్, ఫణింద్ర, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన వెంకమ్మగూడ ఉపసర్పంచ్

**విశాలభారతి,కొత్తూరు:** నందిగామ మండలపరిధిలోని వెంకమ్మగూడ గ్రామ ఉప సర్పంచ్ మధు గౌడ్ బీఆర్ఎస్ ను వీడి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండాల వేణు, పబ్బే శ్రీశైలం,లెంకపోతుల రవిగౌడ్,శ్రీకాంత్, వెంకట్ చారీ,సిద్ధు,నరేష్,అన్నస్,ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ**
**ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**

**తొర్రూర్ ,విశాలభారతి:** అన్నదానం మహాదానమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నేత హనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ రెండవవార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,యువజన నేత తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు కేంద్రంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం, దైవత్వమని తెలిపారు. అన్నదానం, రక్తదానం రెండు గొప్ప దానాలని, అన్నదానం సాటి మనిషి కడుపు నింపుతుందని,రక్తదానం సాటి మనిషి ప్రాణాలు కాపాడుతుందన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్ ను ఝాన్సీ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కౌన్సిలర్లు భూసాని రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 21న జిల్లా స్థాయి యువజనోత్సవాలు




**భీమదేవరపల్లి,విశాలభారతి:** హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 21న యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలను జరుగనున్నట్లు భీమదేవరపల్లి ఎంపిడిఒ భాస్కర్ తెలిపారు. కాజీపేట, ఐనవోలు, హసన్పర్తి, వేలేరు, ధర్మసాగర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికుడ, దామెర, ఆత్మకూరు, శాయంపేట మండలాలకు చెందిన యువత ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం, జానపద గేయం, జీవన నైపుణ్యం విభాగంలో కథా రచన, పోస్టర్ తయారీ, డిక్లెమేషన్, ఫోటో గ్రఫీ అంశాలలో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి, అక్కడ నుండి జాతీయ స్థాయికి ఎంపికలు చేస్తారని వెల్లడించారు. ఆసక్తి గల యువ కళకారులు హనుమకొండలోని జిల్లా యువజన క్రీడల కార్యాలయం, కాకతీయ ప్రభుత్వ కళశాలలో సంప్రదించాలని తెలిపారు.



# ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలు

**మూసాపేట్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** ఆయుర్వేదిక్ వైద్య బృందం చే బాలాజీ నగర్ డివిజన్ ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం మూసాపేట్ కార్పొరేటర్ కోడి చేర్ల మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ మందులు వాడటం మూలంగా ప్రజలకు అనేక సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని, రోగ బారిన పడిన బాధితులు మన పూర్వికులు వనమూలికలతో తయారుచేసిన ఆయుర్వేదిక్ మెడిసిన్ మూలంగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా రోగం నయం చేసుకోవడం మనం గతంలో గమనించామని, గత నాలుగు దశాబ్దాలుగా ఇంగ్లీష్ మెడిసిన్ కు అలవాటై రోగం నయమేమో గాని కొత్త రోగాలు తెచ్చుకోవడం ప్రజల మధ్యలో గమనిస్తున్నామని అందుకే కేంద్ర ప్రభుత్వం జనరిక్ మెడిసిన్, మరియు ఆయుర్వేదిక్ సంబంధించిన మెడిసిన్ ని ప్రజలకు అందుబాటులో ఉండాలని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ద్వారా ప్రజల మధ్యలోకి వెళుతుందన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తమై ఇంగ్లీష్ మందుల వాడకాన్ని తగ్గించి మన ప్రకృతి అందించే ఆయుర్వేదిక్ వన మూలికల ద్వారా వచ్చే ఆయుర్వేదిక్ మందులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. అలాగే కొన్ని జబ్బులకు మందులే లేవని వాటికి ఆయుర్వేదిక్ మందు ద్వారానే రోగం నయం చేసుకునే మార్గాలు ఉన్నాయని వారన్నారు. సుమారుగా సాయంత్రం మూడున్నర సమయానికే 400 మంది పేషెంట్లు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవడం సంతోషదాయకమని ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సంబంధిత వైద్య బృందానికి తెలపడంతో వారు వెంటనే స్పందించి ఇక్కడ ఏర్పాటు చేసినందుకు ఎర్రగడ్డ ఆయుర్వేద వైద్య బృందం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ ని ఇచ్చిన ప్రగతి నగర్ కాలనీ కమ్యూనిటీ అధ్యక్షులు వినోద్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్ గౌడ్, డాకయ్య, మాణిక్, రాజేందర్, యాదయ్య, కిషోర్, శివరాజ్ యాదవ్, వైద్యులు ఉమా, నాగ రాజు, శ్రావణి, మధుకర్, లావణ్య, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

**కూకట్ పల్లి,విశాలభారతి :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుక్రవారం గోదాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి క్రిస్టమస్ కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరి సోదరమణులకు ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమి క్రిస్టమస్ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండలని, క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవలని, ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదర సోదరిమనులకు ముందస్తు కిస్టమస్ శుభకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, పాస్టర్లు మరియు క్రిస్టియన్ సోదరి సోదరమణులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి,విశాలభారతి:** ఫతే నగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి దేవలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమంలో ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. అలాగే స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఫతే నగర్ ప్రజలందరూ ఆరోగ్యంతో సతోషంగా ఉండాలని అయ్యపను ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ రమయోగి మరియు నాగేశ్వర్ రావు, వీరేశం గుప్త, రమణ, స్వామి,మూర్తి గురూ స్వామి, సోమేష్, స్వామి, నరేందర్ గౌడ్, స్వామి, శేఖర్ గౌడ్, స్వామి, హరీష్, స్వామి, చందు, సురేందర్ నాయుడు తదితరులు పూజలో పాల్గొనడం జరిగింది.



# అంత్యక్రియలకు ఆర్థికసాయం

**కూకట్ పల్లి,విశాలభారతి:** ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివసించే ముంతాజ్ (69) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, శుక్రవారం డివిజి ట్రస్ట్ ద్వారా రూ. 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సమ్మద్, ఫారూఖ్, సాయి, రాజు, ఖలీమ్, సంతోష్ తదితరులు ఉన్నారు.



హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయ లో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని సన్మానించిన మాజీ ఎంపీటీసీ జెల్లా రమేష్ గౌడ్ తదితరులు.





# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నేత మధుయాష్కీ గౌడ్ జన్మదినోత్సవాలు

- **దివ్యాంగుల హాస్టల్లో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న మధు యాష్కీ,**
- **హాస్టల్ కు ఆర్. ఓ ప్లాంట్ అందజేత**
- **మహిళలకు మిక్సీ, వాషింగ్ మిషన్లు అందజేత.**

**విశాల భారతి,హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ప్రచారక మిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ జన్మదినవేడుకలు ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన వివిధ సేవ కార్యక్రమాల్లో పార్టీ నేతలు, మధు యాష్కీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంపాపేట డివిజన్ లోని బాలుర దివ్యాంగుల హాస్టల్ కు మంచినీటి సౌకర్యం కోసం మధుయాష్కీ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను పుట్టినరోజు సందర్భంగా మధుయాష్కీ ప్రారంభిచారు. ఇక పై బాలుర దివ్యాంగుల హాస్టల్లో మంచి నీరు కొనుగోలు చేసే పనిలేకుండా నిరంతరం సురక్షితమైన మంచినీటి సదుపాయం అందుబాటులోకి రానున్నది. మధుయాష్కీ ఇటీవల ఎల్ బి నగర్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. తాను ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల ఈ హాస్టల్ ను సందర్శించానని వారు తమకు మంచి నీటి సౌకర్యం లేదని చెప్పిన వెంటనే ఎన్నికల తర్వాత ఆర్. ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని చెప్పానని, ఇచ్చిన మాట ప్రకారం తాను ఓడిపోయినప్పటికీ నియోజవర్గంలో తాను ఇచ్చిన హామీలను మర్చిపోలేదన్నారు. అలాగే బాలికల దివ్యాంగుల వసతి గ్రుహంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తన సతీమణి బాలిక గ్రుహాని వచ్చినప్పుడు ఇక్కడి బాలికలు సమస్యలు చెప్పారని, వాటిని ఖచ్చితంగా తీరుస్తామని హామీ ఇచ్చామన్నారు. తన భార్య సుచి ఇచ్చిన హామీ ప్రకరారం వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్లు, ఛార్జింగ్ లైట్లు, వాషింగ్ మిషిన్, మిక్సీ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమ సమస్యలను మధుయాష్కీకి చెప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలుచేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పేదలు, బడుగు, బలహీను పక్షాన తప్పక ఉంటుందనీ, రెండు వసతి గ్రుహాల్లో సమస్యలను తాను దగ్గరుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే తాను ఈ నియోజకవర్గంలో ఓడిపోయినప్పటికీ నియోజవర్గ సమస్యలను మాత్రం మర్చిపోననీ, ఎల్. బి నగర్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని మధుయాష్కీ పేర్కొన్నారు. కొత్తపేటలో ఉచిత న్యాయసేవ సలహాసమితి ని ఏర్పాటు చేసిన ప్రముఖ న్యాయవాది వేంకటేష్ ను అభినందించారు. తన పుట్టిన రోజు నాడు తనకు బోకేలు, కేకులు కాకుండా తాను చెప్పినట్లు సేవాకార్యక్రమాలు నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన క్రుతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు నాడు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని మధుయాష్కీ చెప్పారు. ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు వజీర్ ప్రకాష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, నరేందర్, కొత్త పేట డివిజన్ అధ్యక్ష్యుడు లింగాల కిషోర్ గౌడ్, వనస్థలీపురం డివిజన్ అధ్యక్ష్యుడు కుంట్ల నరసింహ, హాస్టల్ విద్యార్థులు సుమన్, జైల్ల నాగరాజు, వార్డెన్ నాగలక్ష్మీ , లక్ష్మీకాంత్, స్వప్న, విజయ, మనీ, యువసేన అధ్యక్ష్యుడు బత్తుల మల్లేష్ గౌడ్, బొగు వేంకటేష్ గౌడ్, పాలసా రేణు మరియు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌లో మహిళలకి,విద్యార్థులకి రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంది..

**ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ వై.విజయలక్ష్మి...**

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లోని ఎస్ఆర్ గాయత్రి మహిళా కళాశాలలో కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతులకి ఇందిరా ఫెలోషిప్ తరపున రాజకీయంగా ఎదగడానికి వారికి కొన్ని సూచనలు ఇచ్చి వారిని చైతన్యవంతం చేసిన ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ వై. విజయలక్ష్మి మరియు ప్రియాంక, నిహారిక వారి మిత్ర బృందం. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఇందిరా ఫెలోషిప్ అనేది శ్రీమతి ఇందిరా గాంధీ గౌరవార్థం చేపట్టిన కార్యక్రమం అని, రాజకీయ రంగంలో మహిళల గొంతులను విస్తృతం చేయడానికి మరియు మన సమాజంలో చాలా అవసరమైన మార్పును తీసుకురావడానికి అని, ఈ ఫెలోషిప్ రాజకీయాలలోకి మహిళల ప్రవేశానికి ఆటంకం కలిగించే అడ్డంకులను ఛేదించడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరా పొలిటికల్ ఫెలోషిప్ కోసం ఈరోజే దరఖాస్తు చేసుకుని, రేపటి కోసం రాజకీయాల్లో మహిళా శక్తిని వెలికితీద్దాం అని అన్నారు.







# ధరణి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పరిష్కారం కోరుతూ మంత్రులకు వినతి**

**నల్లగొండ,విశాలభారతి :** నల్లగొండ జిల్లా ధరణి పోర్టల్ లో టెక్నికల్ స్టాఫ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ లో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని తమకు రావాల్సిన 9 నెలల జీతం బకాయిల చెల్లించేలా చూడాలని, జీతం పెంపు మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధరణి టెక్నికల్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు తగ్గించాలి

- **జీ.వో. నెం. 45 ను రద్దు చేయాలి.**
- **వీసీ రవీందర్ అవినీతి ఆక్రమాలపై సీట్టింగ్ జడ్జ్ చేత విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలి.**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు తగ్గించాలని అదేవిధంగా ఓయూ వీసీ ప్రో.రవీందర్ అవినీతి పై విచారణ చేపట్టాలని ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు బహుజన జేఏసీ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 45ను రద్దు చేయాలని, యూనివర్సిటీల అటానమాస్ ను కాపాడాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగాల భర్తీ ని వెంటనే చేపట్టా లని శుక్రవారం ఓయూలో మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వ ఏర్పాటు నిరుద్యోగుల విజయం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచడం వల్ల విద్యార్థి నిరుద్యోగులకు, ప్రభుత్వ ఖజానాకు విపరీతంగా నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసులో వచ్చే జీతంతో నలుగురి నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా వయోపరిమితిని పెంచాలని కోరిన దాఖలాలు లేవని అన్నారు. టీఎస్పీఎస్సీ గ్రూప్ 4 ఉద్యోగాలను ఆటానమస్ బాడీ కలిగిన యూనివర్సిటీలకి అప్పగించాలని కోరారు. రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడాలి.గత బిఆరెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో యూనివర్సిటీ లు మొత్తం నిర్వీర్యం అయ్యాయి, నిధులు లేవు, రీక్యూరిట్మెంట్ లు లేవు, సరైన మౌలిక సదుపాయాలను లేక విలవిలలాడాయి. ప్రభుత్వ వర్సిటీలలో చదివేవారు అంతా పేద దిగువ మధ్యతరగతి విద్యార్థులు వీరికి నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. అంతేకాకుండా గత ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిపులు, ఫెల్లోషిప్లు ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురొన్నారు. దీనికి తోడు యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు ప్రయివేట్ యూని వర్సిటీలో ఉన్నట్లుగా ఇబ్బడి ముబ్బడిగా పీజులు పెంచడం వలన వేలాది మంది విద్యార్థు ఈ పీజుల భారాన్ని భరించలేక ఉన్నతవిద్యకు దూరమయ్యారు. వీటన్నింటి పై ప్రభుత్వం దృష్టి పెట్టి సరి చేయాలి.ఓయూ వీసీ పై అవినీతి అక్రమాలకు అంతే లేకుండా పోయింది. కావున సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఓయూ వీసీ రవీందర్ అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో అయిన లేకపోతే హైకోర్టు సీట్టింగ్ జడ్జ్ గారితో అయిన విచారణ చేపట్టి తగు చర్యలు తీసువాలని బహుజన విద్యార్థి సంఘాలు & జాక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘాల నాయకులు జంగిలి దర్శన్ DBSA స్టేట్ కోఆర్డినేటర్, బి ఎస్ ఎఫ్ ఓయూ అధ్యక్షులు అంబేద్కర్, బిఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణుగోపాల్, భాస్కర్, కృష్ణ, విజయ్, సంతోష్, ఆనంద్,పాల్గొన్నారు.

# నా సామిరంగలో అంజిగా అల్లరి నరేష్ గ్లింప్స్ రిలీజ్



కింగ్ నాగార్జున అక్కినేని రొమాన్స్, ఫ్యామిలీ డ్రామా ఎమోషన్స్‌తో కూడిన మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రాబోతున్నారు. ఫస్ట్ టైమర్ విజయ్ బిన్నీ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో ఫ్రెండ్ షిప్ కి కూడా ఇంపార్టెన్స్ వుంది. సినిమాలోని ఆ లేయర్ ని ఒక గ్లింప్స్ ద్వారా రివిల్ చేశారు. అల్లరి నరేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు, 'అంజి' పాత్రను ఒక గ్లింప్స్ ద్వారా పరిచయం చేశారు. ఇది కేవలం పాత్రను పరిచయం చేయడానికే కాదు, అల్లరి నరేష్‌తో నాగార్జునకు ఉన్న రిలేషన్ ని చాలా అద్భుతంగా చూపించింది. గ్లింప్స్ ని చూస్తే నరేష్, నాగార్జునతో స్నేహపూర్వక సంబంధాన్ని పంచుకునే సరదా వ్యక్తిగా కనిపించారు. మాటొచ్చేత్తది అనేది తను తరుచుగా వాడే మాటే. ఇది మాటమీద నిలబడే వ్యక్తిగా అతని పాత్రను సూచిస్తుంది. నాగార్జున, అల్లరి నరేష్‌లను కలిసి చూడటం కనుల పండువగా ఉంటుంది. అల్లరి నరేష్ సినిమాకు పెద్ద వాల్యూ అడిషన్. శివేంద్ర దాశరధి పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా చూపించగా, ఎంఎం కీరవాణి తన ఆకర్షణీయమైన సంగీతంతో విజువల్స్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చారు. గ్లింప్స్ ద్వారా ఈ సినిమా టీజర్‌ను త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆషికా రంగానంద్ ఈ చిత్రంలో కథానాయిక. లీడ్ పెయిర్‌లో వచ్చిన ఫస్ట్ సింగిల్ ఎత్తుకెల్లిపోవాలనిపిస్తుంది పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది.

# 'సలార్' లో పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి

-: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టీజియస్ సినిమాలను రూపొందిస్తూ తనదైన స్టైల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న భారీ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్. ఈ సంస్థ నుంచి భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందిన 'సలార్ సీజ్ ఫైర్' డిసెంబర్ 22న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అవుతుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. దీంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రీసెంట్‌గా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన లేటెస్ట్ భారీ యాక్షన్ అండ్ ఎమోనల్ ఎంటర్‌టైనర్ 'సలార్ సీజ్ ఫైర్' గురించి మాట్లాడుతూ ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు. "సలార్ చిత్రంలో పాత్రల మధ్య చక్కటి ఎమోషన్స్ ఉంటాయి. ప్రేక్షకులు ఇప్పటి వరకు చూడనటువంటి పాత్రలో నన్ను చూస్తారు. నేను, ప్రశాంత్ నీల్ కలిసి పని చేయాలనుకున్నప్పుడు సినిమా ఎలా ఉంటే అదరినీ ఆకట్టుకుంటుందనే విషయాలపై కలిసి బాగా చర్చించాం. నా మైండ్‌లో ఉన్న ఆలోచనలను ఆయన ముందు పెట్టాను. దానికి ఏం చేయాలనే విషయాన్ని ఆయన నాకు వివరించారు. మేం అనుకున్న కథకు బాడీ లాంగ్వేజ్ కూడా ఎలా ఉండాలనే విషయాన్ని చర్చించాం. నేను చెప్పిన ఆలోచనల్లో కొన్ని ప్రశాంత్‌కి నచ్చాయి. ప్రతి సెషన్ ముందు ఇద్దరం మాట్లాడుకునే వాళ్లం. తను నా పాత్రను ఎలా చూపించాలనుకుంటున్నారనే విషయాలను తను నాకు వివరించేవాడు. ఇద్దరం కలిసి వర్క్ షాప్స్ చేశాం. సరదాగా సినిమాను పూర్తి చేశాం. ప్రశాంత్ హీరోలను గొప్పగా చూపించాలనుకునే దర్శకుడు. సినిమా షూటింగ్ సమయాన్ని తను రిలాక్స్‌డ్‌గా నా సమయానికి తగ్గట్లు చేసుకుంటూ వచ్చాడు. ఇక నాతో పాటు శ్రుతీ హాసన్, పృథ్వీరాజ్ ఇలా అందరం సెట్స్ లో కలిశామంటే చాలా సరదాగా గడిచిపోయేది. మా ఎంజాయ్‌మెంట్‌కి అడ్డే ఉండేది కాదు. నేను ఎప్పుడూ షాట్ కోసం వెయిట్ చేయాల్సిన అవసరం ఏర్పడలేదు. ప్రశాంత్ అలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు. మేం వెయిట్ చేస్తామని చెప్పినా అతను వినలేదు. ముందుగానే అన్నీ ఏర్పాట్లను చేసుకునేవాడు. ఫస్ట్ షెడ్యూల్ స్టార్ట్ అయినప్పుడు నేను ఎప్పుడు సెట్స్ లోకి అడుగు పెట్టానో సమయం గుర్తు లేదు. అయితే నేను ఎంటర్ అవగానే అంతా ఆపేసి హీరో సన్నివేశాలను చిత్రీకరించటానికి టీమ్ సిద్ధమైంది. తను అంతలా నన్ను కేరింగ్ గా చూసుకున్నారు. సలార్ సినిమాలో నా పాత్ర కోసం నేనేం ప్రత్యేకంగా కష్టపడలేదు. క్యారెక్టర్ డిమాండ్ మేరకు కండలు పెంచాలని ప్రశాంత్ ముందే చెప్పారు. ఆయన చెప్పినట్లే నేను మారాను. అది నాకు సాధారణమైన విషయం మాత్రమే. గత 21 ఏళ్లలో నేను మారిన దానితో పోల్చుకుంటే ఈ సినిమా కోసం జరిగిన మార్పులు చాలా సాధారణమైన విషయమే" అని అన్నారు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.

# జనవరి 1న సర్కారు నౌకరి



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయవుతున్న సినిమా "సర్కారు నౌకరి". ఈ చిత్రంలో భావన హీరోయిన్ గా నటిస్తోంది. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. "సర్కారు నౌకరి" సినిమాను న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్స్ లో ఘనంగా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సోషల్ డ్రామా కథతో ఆద్యంతం ఆకట్టుకునేలా "సర్కారు నౌకరి" సినిమాను రూపొందించారు దర్శకుడు గంగనమోని శేఖర్. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారి ఆర్కే టెలీ షో బ్యానర్ సిల్వర్ జుబ్లీ ఇయర్ సందర్భంగా ఈ సినిమా నిర్మాణం కావడం విశేషం. ఈ సినిమా రాఘవేంద్ర రావు శైలి కి భిన్నంగా గా ఉంటూనే ఇప్పటి జనరేషన్ అభిరుచులకు తగ్గట్లు ఉంటుందని అంటున్నారు మేకర్స్. "సర్కారు నౌకరి" సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్ తో పాటు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా కూడా థియేటర్స్ లో ప్రేక్షకుల్ని ఇలాగే ఆకట్టుకుంటుందని మూవీ టీమ్ ఆశిస్తున్నారు.

# బేబమ్మ అక్కడ ఫుల్ బిజీ అట

బేబమ్మ అంటే చాలు.. టక్కున గుర్తొచ్చేస్తాది హీరోయిన్ కృతి శెట్టి. తొలి సినిమా ఉప్పెనతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది ఈ అమ్మడు. తన చిరునవ్వు, అందంతో టాలీవుడ్ ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. ఆ తరువాత వరుస ఆఫర్లతో బిజీ అయిపోయింది. శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాల్లో నటించి మంచి మార్కులు కొట్టేసింది. ఆ తర్వాత మాచర్ల నియోజకవర్గం, వారియర్ సినిమాల్లో తన నటనతో ఆమె ఆకట్టుకున్నా ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఇటీవలే వచ్చిన కస్టడీ కూడా ఫ్లాప్ అయింది. దీంతో ఆమె క్రేజ్ కాస్త తగ్గింది. ప్రస్తుతం తెలుగులో ఒకే ఒక్క సినిమా చేస్తోంది. యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తోంది. అయితే ఇన్ని ఫ్లాప్స్ ఎదురవుతున్నా కూడా అమ్మడు మరోవైపు మిగతా భాషల్లో ఆమె బిజీగా గడుపుతోంది. ప్రస్తుతం కృతి తమిళ సినీ ఇండస్ట్రీలో మంచి ఆఫర్లను అందుకుంటోంది. కోలీవుడ్ లో వరుస సినిమాలను ఓకే చేస్తోంది. తాజాగా స్టార్ డైరెక్టర్ విఘ్నేశ్ శివన్ తెరకెక్కించనున్న సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసింది. ఆ మూవీలో లవ్ టుడే హీరో ప్రదీప్ రంగనాథన్ సరసన నటించనుంది. ఈ మూవీకి లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్- ఎల్ ఐసీగా పేరు ఖరారు చేసినట్లు



# ఆర్జీవీ బిగ్గెస్ట్ పొలిటికల్ డ్రామా "వ్యూహం" ట్రైలర్ 2 రిలీజ్



అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేనట్లే తన "వ్యూహం" సినిమా రిలీజ్ ను కూడా ఎవరూ అడ్డుకోలేరని గతంలోనే చెప్పానని గుర్తుచేశారు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రతిబింబిస్తూ ఆర్జీవీ "వ్యూహం" సినిమాను రూపొందించారు. ఈ సినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్ లో దాసరి కిరణ్ కుమార్ నిర్మించారు. ఈ సినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటించగా... వైఎస్ భారతి పాత్రలో మానస కనిపించనుంది. సెన్సార్ అడ్డంకులు దాటుకున్న వ్యూహం సినిమా క్లీన్ యూ సర్టిఫికెట్ తో ఈ నెల 29న గ్రాండ్ గా థియేటర్స్ లోకి రాబోతోంది. ఇవాళ వ్యూహం సినిమా ట్రైలర్ 2 ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ - సెన్సార్ అడ్డంకులతో మా వ్యూహం సినిమా ఆగిపోయినప్పుడే చెప్పాను. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేనట్లే..మా సినిమా థియేటర్స్ లోకి రావడాన్నీ అడ్డుకోలేరని. ఇవాళ అదే జరిగింది. అందుకే ఫస్ట్ టైమ్ సెన్సార్ సర్టిఫికెట్ తో పోస్టర్ డిజైన్ చేయించాం. ఈ నెల 29న గ్రాండ్ గా వ్యూహం సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఇందులో రాజకీయ నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పాత్రలను పోలిన క్యారెక్టర్స్ ఉంటాయి. వ్యూహం నాకు అర్థమైన కోణంలో రూపొందించిన సినిమా. డైరెక్టర్, ప్రొడ్యూసర్ గా నేను చేసినన్ని వెరైటీ మూవీస్ మరొకరు చేసి ఉండరు. వాటిలో బయోపిక్స్ ఐదారు వరకు ఉంటాయి. పాపులర్ పర్సన్ మీద సినిమా చేసినప్పుడు మీడియా అటెన్షన్ ఎక్కువగా ఉంటుంది. వ్యక్తిగతంగా నాకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేదు. అన్నారు.

# ఒక్క ఛాన్స్ ప్లీజ్ ?



కాంతారా సీక్వెల్ లో నటించాలని ఉందంటూ ప్రముఖ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ తన మనోగతం వెల్లడించారు. ఆ సినిమా హీరో, దర్శకుడు రిషబ్ శెట్టికి ఈమేరకు ఓ రిక్వెస్ట్ కూడా పెట్టారు. సోషల్ మీడియాలో పాయల్ రాజ్ పుత్ చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. కాంతారా సినిమా సృష్టించిన రికార్డుల గురించి తెలిసిందే. విడుదలైన ప్రతీ భాషలోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమాకు లభించిన ప్రేక్షకాదరణ చూసి డైరెక్టర్ రిషబ్ శెట్టి కాంతారాకు సీక్వెల్ రూపొందిస్తున్నారు. కాంతారా సీక్వెల్ కు 'చాప్టర్ 1' టైటిల్ ఖరారు చేశారు. ప్రస్తుతం ఈ సినిమాలో ఆర్టిస్టుల ఎంపిక జరుగుతోంది. ఈ విషయాన్ని కాంతారా టీమ్ మీడియా ముఖంగా ప్రకటించి, ఆడిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. దీంతో హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ తనకు అవకాశం ఇవ్వాలని రిక్వెస్ట్ చేసింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో పాయల్ రాజ్ పుత్ కు మంచి క్రేజ్ లభించింది. ఇటీవల పాయల్ నటించిన క్రైమ్ థ్రిల్లర్ సినిమా 'మంగళవారం' కూడా హిట్ టాక్ సంపాదించుకుంది. దీనిపై సంతోషం వ్యక్తం చేసిన పాయల్ రాజ్ పుత్.. కాంతారా చాప్టర్ 1 సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ సినిమాలో నటించాలని ఉందని, తనకు ఆడిషన్ కు సమయం ఇవ్వాలని రిషబ్ శెట్టిని కోరింది. 'మంగళవారం' సినిమాలో తన నటనను చూడాలని విజ్ఞప్తి చేస్తూ ట్వీట్ చేసింది. రిషబ్ శెట్టితో పాటు హోంబలె ఫిల్మ్స్ ను కూడా ట్యాగ్ చేసింది. దీంతో పాయల్ అభిమానులు దీనిని రీట్వీట్ చేస్తూ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. తన అభిమానుల రియాక్షన్ పై స్పందించిన పాయల్.. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# 'షేర్ కుల్ గయ' పాట విడుదల



బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ హీరోగా దీపికా పదుకొనె హీరోయిన్ గా యువ సక్సెస్ఫుల్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఏరియల్ యాక్షన్ డ్రామా మూవీ ఫైటర్. ప్రారంభం నాటి నుండి అందరిలో భారీ అంచనాలు కలిగిన ఈ మూవీని వయాకామ్ 18 స్టూడియోస్, మార్ ఫ్లిక్స్ పిక్చర్స్ సంస్థల పై మమతా ఆనంద్, రామన్ చిబ్, మరియు అంకు పాండే గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. విశాల్ శేఖర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీలో అనిల్ కపూర్, అక్షయ్ ఒబెరాయ్, సంజీదా షేక్ తదితరులు కీలక పాత్రలు చేస్తుండగా దీనిని 2024 జనవరి 25న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు. ఫైటర్ మూవీ నుండి "షేర్ కుల్ గయ" సాంగ్ ను విడుదల చేశారు చిత్ర యూనిట్, హృతిక్ రోషన్ , దీపికా పదుకొనె డాన్స్ మూమెంట్స్ ఫాన్స్ ను ఫిదా చేస్తున్నాయి. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ , హృతిక్ రోషన్ కాంబినేషన్ లో గతంలో "బ్యాంగ్ బ్యాంగ్" మరియు "వార్" సినిమాలు సంచలన విజయాలు సాధించాయి, ఆ చిత్రాలకు ఏమాత్రం తగ్గకుండా మరింత ఎక్కువ అంచనాలతో ఫైటర్ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆది సాయికుమార్ 'రుధిరాక్ష' గ్రాండ్‌గా ప్రారంభం



యంగ్ డైనమిక్ ఆది సాయికుమార్ హీరోగా, వెర్సటైల్ యాక్టర్స్ జె.డి చక్రవర్తి, సత్యరాజ్ ప్రధాన పాత్రలలో 9 స్టార్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో తెరకెక్కనున్న పాన్ ఇండియా చిత్రం 'రుధిరాక్ష'. శివ శంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రాజు జువ్వల నిర్మిస్తున్నారు. డార్క్, థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రానికి సంబధించిన పూజా కార్యక్రమం రామానాయడు స్టూడియోలో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సముద్రఖని క్లాప్ కొట్టగా రామ్ తాళ్లూరి కెమరా స్విచాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు డైరెక్టర్ దేవ్ దర్శకత్వం వహించారు. హై బడ్జెట్, టాప్ టెక్నికల్ వాల్యూస్ తెరకెక్కనున్న ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. 'యానిమల్' ఫేం హర్షవర్షన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. కిశోర్ బోయిదాపు డీవోపీ గా పని చేస్తున్న ఈ చిత్రానికి విజయ్ కృష్ణ ఆర్ట్ డైరెక్టర్. పవన్ హిమాన్షు, బాలు మహేంద్ర మాటలు అందిస్తున్నారు.